Regd. No H. 634 Andhra Janatha Hyderabad 4 పేజీలు 7 నయాపైసలు

గఫార్ ఖాన్ విడుదలకు పాక్ ప్రభుత్వ నిర్ణయం

కరాచీ, ఏప్రిల్ 4

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌ను విడుదల చేయటానికి నిర్ణయించుకొన్నట్టు పాకిస్తాన్ ప్రభుత్వం నేటి తెల్లవారిజామున ప్రకటించినది.

గఫార్ ఖాన్ వయస్సు ఆయన ఆరోగ్యం చెడిపోవటం దృష్ట్యా ఈ నిర్ణయం గైకొన్నట్టు అంతరంగిక మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో వివరించినది. గఫార్ ఖాన్ ప్రస్తుతం ఎక్కడ నిర్బంధితుడై ఉన్నదీ, ఆయనని ఎప్పుడు విడుదలచేసేదీ ప్రభుత్వం వెల్లడించలేదు.

ఆంధ్రజనత

సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం

సర్వప్రత్యేక ఆకర్షణీయమైన సరికొత్త ఫ్యాషన్లతో వచ్చినవి
బేథింగ్ కాస్ట్యూమ్స్—ట్రంక్స్
BATHING COSTUMES & TRUNKS
స్త్రీలకు - పురుషులకు - పిల్లలకు
బుల్‌చంద్ అండ్ కో
"సిల్క్ ప్యాలెస్" ఆబిడ్ రోడ్, ఫోన్: 4233
(Khan & Sons)

సంపుటి 4 హైదరాబాద్, ఆదివారం 5-4-1959 సంచిక 265

అల్లర్లు, దౌర్జన్యాలు మితిమీరితే విద్యా సంస్థల మూసివేత

విద్యార్థులలో క్రమశిక్షణా రాహిత్యాన్ని అరికట్టటానికి రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన తీవ్ర చర్యలు

ప్రమేయం పెట్టుకోవద్దని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 4

విద్యార్థులలో క్రమశిక్షణా రాహిత్యం, అక్రమ ప్రవర్తన మితిమీరిన సందర్భాలలో విద్యాసంస్థలను మూసివేయటం గాని, వటి పరిగణనను ఉపసంహరించటం గాని జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడు హెచ్చరించినది.

విద్యార్థులు దౌర్జన్యాలు, అల్లర్లు వంటి అక్రమ చర్యలకు పూనుకోవటం, నానాటికీ క్రమశిక్షణా రాహిత్యం పెరిగి పోవటంపట్ల రాష్ట్రప్రభుత్వం ఆందోళన వ్యక్తంచేసినది.

విద్యార్థులలో క్రమశిక్షణా రాహిత్యాన్ని – ముఖ్యంగా ఉన్నత పాఠశాలల్లో–అరికట్టటానికి తీసుకోబడిన చర్యలనుగూర్చి రాష్ట్ర ప్రభుత్వం నేడొక విధాన ప్రకటనలో వివరించినది. విద్యార్థుల క్రమ శిక్షణారాహిత్యాన్ని గూర్చి ప్రజలు గూడా కలవరపాటు పడుతున్నారని పై పత్రికా ప్రకటనలో పేర్కొనబడినది.

విద్యార్థులు తమ కష్టనష్టాలను సక్రమమైనవి విషయమైనవైతే వారిని సరిచేసేటట్టు పద్దతి, విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయులకు గాని, సంస్థల ట్రస్టీస్ అనోసియేషన్లకు గాని చెప్పుకోవలసిందిగా రాజకీయ పార్టీలు విద్యార్థులకు సలహా ఇవ్వాలనీ ప్రభుత్వం విజ్ఞప్తి చేసినది.

విద్యార్థుల కష్ట నిష్ఠురాలు క్రమశిక్షణాయుతంగా పరిష్కార మయ్యేటట్టు రాజకీయ పార్టీలు, ప్రజలు తోడ్పడాలనీ, విద్యార్థులు సమ్మెకియరుండా నిరుత్సాహ పరచాలనీ ప్రభుత్వం విజ్ఞప్తి చేసినది.

సాంఘిక రాజకీయ సేవకులు ఈ విషయంలో సహకరించవలసిందని ప్రభుత్వం ఆశాభావం ప్రకటించినది.

పరిస్థితిని మెరుగుపరచటానికి ప్రభుత్వం నాలుగు సూత్రాలతో ఒక విధానాన్ని రూపొందించినది (1) విద్యార్థులు సమ్మెలు, ఇతర ప్రదర్శనలు జరిపితే ప్రభుత్వం ఆ విషయాన్ని తీవ్రమైనదిగా పరిగణిస్తుంది (2) విద్యార్థుల క్రమశిక్షణా రాహిత్యం, న్యాయవిరుద్ధ చర్యలు కొనసాగితే ప్రభుత్వం గ్రాంటులను లిఖిత వేయటం జరుగుతుంది. పరిస్థితి ఇంకా తీవ్రమైనదైతే విద్యాసంస్థలను మూసివేయటం కూడా జరుగుతుంది. (3) విద్యార్థులు తమతట తాముగా ప్రభుత్వం పద్దకు రాజకీయ పార్టీల పద్దకు వెళ్ళటాన్ని ప్రభుత్వం నిరుత్సాహ పరుస్తున్నది (4) విద్యార్థులు తమ కష్ట నష్టాలను విద్యాసంస్థ ప్రధాన అధ్యాపకునికి గాని, లేకపోతే బాగోగులు విచారించే ట్రస్టీస్ సంఘాలకు గాని చెప్పుకోవలసిందిగా రాజకీయ పార్టీలు విద్యార్థులకు సలహా ఇవ్వాలనీ ప్రభుత్వం విజ్ఞప్తి చేసినది

విద్యార్థుల కష్ట నిష్ఠురాలు క్రమశిక్షణాయుతంగా పరిష్కార మయ్యేటట్టు రాజకీయ పార్టీలు, ప్రజలు తోడ్పడాలనీ, విద్యార్థులు సమ్మెకియరుండా నిరుత్సాహ పరచాలనీ ప్రభుత్వం విజ్ఞప్తి చేసినది

సాంఘిక రాజకీయ సేవకులు ఈ విషయంలో సహకరించవలసిందని ప్రభుత్వం ఆశాభావం ప్రకటించినది

పరిస్థితిని మెరుగుపరచటానికి ప్రభుత్వం నాలుగు సూత్రాలతో ఒక విధానాన్ని రూపొందించినది (1) విద్యార్థులు సమ్మెలు, ఇతర ప్రదర్శనలు జరిపితే ప్రభుత్వం ఆ విషయాన్ని తీవ్రమైనదిగా పరిగణిస్తుంది (2) విద్యార్థుల క్రమశిక్షణా రాహిత్యం, న్యాయవిరుద్ధ చర్యలు కొనసాగితే ప్రభుత్వం గ్రాంటులను లిఖిత వేయటం జరుగుతుంది. పరిస్థితి ఇంకా తీవ్రమైనదైతే విద్యాసంస్థలను మూసివేయటం కూడా జరుగుతుంది. (3) విద్యార్థులు తమతట తాముగా ప్రభుత్వం పద్దకు రాజకీయ పార్టీల పద్దకు వెళ్ళటాన్ని ప్రభుత్వం నిరుత్సాహ పరుస్తున్నది (4) విద్యార్థులు తమ కష్ట నష్టాలను విద్యాసంస్థ ప్రధాన అధ్యాపకునికి గాని, లేకపోతే బాగోగులు విచారించే ట్రస్టీస్ సంఘాలకు గాని చెప్పుకోవటానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది

విద్యార్థులు ఇక సత్ప్రవర్తనతో మెలగుతూ, క్రమశిక్షణ చర్యలు అవసరం లేకుండా వ్యవహరిస్తూ శీలాన్ని అభివృద్ధి పరచుకో గలరని ప్రభుత్వం ఆశాభావం ప్రకటించినది

దక్షిణ మండలంలో ఆహారధాన్యాల సరఫరా

సభ్యరాష్ట్రాలు పరస్పరం ఒడంబడికలు చేసుకొనటానికి కేంద్రం అంగీకారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

ఆహారధాన్యాలసరఫరా విషయంలో పరస్పరం ఒడంబడికలు చేసుకోవటానికి వీలుగా అంతా కలిసి ఒక పథకాన్ని రూపొందించాలని దక్షిణ రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులను కోరటం జరిగినది. జాతీయ అభివృద్ధి మండలి సమావేశంలో ఆంధ్ర, మద్రాస్, కేరళ, మైసూరు ముఖ్యమంత్రులు నిన్నటిదినం దక్షిణ ఆహార మండలాన్ని రద్దు చేయాలని కోరటాన్ని పురస్కరించుకొని వారిని ఆ విధంగా కోరటం జరిగినట్టు తెలుస్తున్నది.

ఆహారధాన్యాల తరలింపు, వ్యాపారం విషయాలకు సంబంధించి సాంకేతికంగా చట్టరీత్యా ఎదురయే ఇబ్బందులను పరిష్కరించి, ఆ కారణం పై వారు దక్షిణ ఆహార మండలాన్ని రద్దు చేయాలని కోరినట్టు తెలియచేయబడినది

ఆహారమండలాన్ని రద్దుచేసి అవసరం అయితే ఇతర రాష్ట్రాలలో దేనితోనైనా (వారితోనే) తమ ఇష్టానుసారం ఏర్పాటు చేసుకోవటానికి అవకాశం కల్పించాలని వారు అన్నారు.

మిగులు రాష్ట్రాలైన కేరళ, మైసూర్లను పోషించే బాధ్యత కేంద్రానికి వేయనిపక్షంలో అటువంటి ఏర్పాట్లన్ని అభ్యంతరం ఉండదని కేంద్ర ప్రభుత్వం తంపుర వారికి తెలియజేసినది.

దీన్ని పురస్కరించుకొని దక్షిణ రాష్ట్రాలకు సంబంధించిన నలుగురు ముఖ్యమంత్రులు కేంద్ర ఆహార మంత్రితో కలిసి చర్చలు జరిపారు. నిర్ణయం నేడు వెలువడగలదు.

ఆహార ధాన్యాల చిల్లర ధరలను అదుపులో పెట్టడం

రాష్ట్ర ప్రభుత్వాలకు స్వేచ్ఛ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

ఆహార ధాన్యాల చిల్లరధరలను అదుపులో ఉంచే విషయంపై రాష్ట్ర ప్రభుత్వాలు తమకు ఉచితమని తోచినరీత్యా చర్యలు తీసుకోవచ్చునని జాతీయ అభివృద్ధిమండలి సమావేశంలో నేడు నిర్ణయించబడినది.

ప్రభుత్వపరంగా ఆహార ధాన్యాల టోకు వ్యాపారానికి సంబంధించిన పథకాన్ని చర్చిస్తున్న సమయంలో దానిని విజయవంతంగా నిర్వహించటానికిగాను ఆహార ధాన్యాల చిల్లర ధరలను అదుపులో పెట్టాలని కొందరు ముఖ్యమంత్రులు సూచించారు. ధాన్య వ్యాపారాన్ని హస్తగతం చేసుకోవటంతో పాటు, చౌక బియ్యం డిపోలు, వినియోగదార్ల సహకార సంఘాలను నిర్వహించటం జరిగితే చిల్లర ధరలను అదుపులో ఉంచటానికి రాష్ట్ర ప్రభుత్వాలకు మంచి అదనపు చిక్కుతుందని వారు అన్నారు.

ఆహార ధాన్యాలలో ప్రభుత్వ టోకు వ్యాపారానికి సంబంధించి కేంద్ర ఆహార మంత్రి నిన్నటిదినం లోక్‌సభలో సమర్పించిన పథకాన్ని అభివృద్ధిమండలి ఆమోదించి ప్రతి రాష్ట్రంలో అమలు జరుపుటానికి అంగీకరించినది.

ఖండాంతర రాకెట్ ప్రయోగం

కేప్ కాన్ వెరాల్, ఏప్రిల్ 3

90 అడుగుల పొడవుగల ఖండాంతర రాకెట్ ఒకటి నేడు ఇక్కడ నుంచి ప్రయోగించబడినది. రాకెట్ ప్రయోగం కోసం రెండు రోజుల నుంచి సన్నాహాలు జరిగాయి. అట్లాంటిక్ సముద్రంలో 800 మైళ్ళ దూరంలో ఉన్న ప్రాంతాన్ని రాకెట్ చేరగలదని ఇక్కడ పరిశీలకులు అన్నారు.

జకార్తా, ఏప్రిల్ 4

ఆటార్నీ జనరల్ సుబ్రతోను పదవి నుంచి తొలగించినట్టు ఇండోనేషియా మంత్రివర్గం నిన్న రాత్రి ప్రకటించినది.

టిబెట్ శరణార్థులకు ఆదరణ, సహాయం

శ్రీమతి సుచేతా కృపలానీ అధ్యక్షతన పౌరుల సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

టిబెట్ నుంచి ఇక్కడకు రాగల శరణార్థులను ఆదరించి, వారికి సహాయం చేయటానికిగాను కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిని శ్రీమతి సుచేతా కృపలానీ అధ్యక్షతన ఒక పౌరుల సంఘం ఏర్పడినది.

18 మంది సభ్యులుగల ఈ సంఘంలో శ్రీ అశోక్ మెహతా, శ్రీ ప్రేమ్ భాటియా, శ్రీ బ్రిజ్ మోహన్ గార్లు కూడా ఉన్నారు.

శ్రీ దలాయ్ లామా ఈ సంఘం కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

కళ్యాణ సమితి టిబెటన్ శరణార్థుల కోసం బట్టలు, మాత్రలను, పాలపొడిని పంపిణీ చేస్తున్నది.

శ్రీ వి. బి. రాజు

హైదరాబాదు, ఏప్రిల్ 1

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ వి. బి. రాజుగారు ఢిల్లీలో జరిగిన ఎ.ఐ.సి.సి ప్రధానాశాఖల సంఘం సమావేశంలో పాల్గొని నేడు రాజధానికి తిరిగి వచ్చారు.

లాసాలో పాఠశాల తిరిగి ప్రారంభం

పెకింగ్‌లో అధికార ప్రకటన

పెకింగ్, ఏప్రిల్ 4

లాసాలో తిరుగుబాటు కారణంగా మూసివేయబడిన బాలుర మాధ్యమిక పాఠశాల ఒకటి మళ్లీ ప్రారంభించబడినట్టు నేడిక్కడ అధికారికంగా ప్రకటించబడినది.

తిరుగుబాటుదార్లకు దడిసి పాఠశాల మూసివేయటం జరిగిందని కమ్యూనిస్టు పత్రిక "పీపుల్స్ డెయిలీ" ప్రకటించినది.

దలైలామా భారత దేశం ప్రవేశించిన తల దాచుకున్నాడనే విషయం మీద ఇక్కడ పత్రికలుగాని, భారత, చైనీస్ అధికార వర్గాలుగాని ఏ విధమైన వ్యాఖ్యానమూ చేయలేదు. దలైలామా భారతదేశంలో ఆశ్రయాన్ని కోరాడనే వార్తను కూడా ఇక్కడ పత్రికలు ప్రకటించలేదు.

ఆంగ్లో ఇండియన్ విద్యార్థులకు సౌకర్యాలు

ఆంధ్రప్రాంతంలో నిబంధనలు తెలంగాణాకు కూడా వర్తింపు

హైదరాబాద్, ఏప్రిల్ 4

ఆంధ్రప్రాంతంలోని ఆంగ్లో ఇండియన్ విద్యార్థులకు లభిస్తున్న విద్యాసౌకర్యాలు తెలంగాణా ప్రాంతంలో వారికి గూడా వర్తింపజేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించినది.

ఈ నెలారంభంనుంచి రాష్ట్రప్రభుత్వం అమలులోకి వచ్చినట్టు పరిగణించబడుతుంది.

రాష్ట్రఅసెంబ్లీలోని ఆంగ్లో ఇండియన్ సభ్యుడు శ్రీ ఫెర్నాండజ్ విజ్ఞప్తిని పురస్కరించుకుని పై నిర్ణయం గైకొనబడినది.

తెలంగాణాలోని 300 మంది ఆంగ్లో ఇండియన్ బాలబాలికలకు ఈ నిర్ణయం వల్ల మేలుకలుగుతుందని శ్రీ ఫెర్నాండజ్ చెప్పారు.

జాపనీస్ హోటల్‌లో భారతీయ అధికారి హఠాన్మరణం

టోక్యో, ఏప్రిల్ 4

పశ్చిమ జపాన్ లోని టోయామా నగరంలో ఒక హోటల్‌లో ఉంటున్న భారతీయ అధికారి శ్రీ ఎస్. కె. బోస్ (వ 31 వ తేదీ రాత్రి హఠాత్తుగా మరణించారు.

ఆయన ఉంటున్న గదికి లోపల గడియవేసి ఉన్నది. ఉదయం చాలా పొద్దుపోయేవరకు తలుపులు వేసి ఉండటంవల్ల హోటల్ మేనేజ్‌మెంట్ అనుమానించి ఆయన మరణించినట్టు కనుగొన్నారు. ఆయన మరణాన్ని గూర్చి పోలీసులు పరిశోధిస్తున్నారు.

ఆయన చాలా కాలం నుంచి ఉబ్బసం వ్యాధితో బాధపడుతున్నట్టు తెలిసినది.

అరబ్ రిపబ్లిక్‌లో తిరిగి భారీయెత్తున కమ్యూనిస్టుల వేట

వెయ్యి మందికి పైగా అరెస్టు

కైరో, ఏప్రిల్ 4

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌లో (ఈజిప్టు ప్రాంతం) ఇంతకు ముందెన్నడూ లేనంత భారీ యెత్తున కమ్యూనిస్టుల వేట ప్రారంభమై గత వారాంతంలో 300 లకుపైగా కమ్యూనిస్టులు అరెస్టు కాబడినట్టు అధికార వర్గాల ద్వారా నేడు ఇక్కడ తెలియ వచ్చినది.

అధికారులు దీన్ని "రాచకురుపును నిర్మూలించటం" అనివర్తించారు. వేట ఈ వారం కూడా సాగి కమ్యూనిస్టులు కమ్యూనిస్టులుగా అనుమానించబడిన వ్యక్తులు దాదాపు వెయ్యి మంది వరకు అరెస్టు కాబడ్డారు.

వారిలో పత్రికా రచయితలు, ప్రభుత్వోద్యోగులు, బంట్రోతులు, రచయితలు మొదలైన వారంతా ఉన్నారట. కొందరు అజ్ఞాతం లోకి వెళ్లిపోయారు.

1959 ఆరంభంలో జరిగిన వేట తర్వాత అరబ్ రిపబ్లిక్‌లో కమ్యూనిస్టులపై ఇంత భారీయెత్తున దాడిజరగటం ఇదే ప్రథమం అప్పుడు 250 మంది కమ్యూనిస్టులు అరెస్టు కాబడ్డారు.

సిరియా పర్యటన ముగించుకొని అధ్యక్షుడు నాసర్ కైరో వచ్చిన తర్వాత ఆయనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ప్రదర్శనలు జరిపించటాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ఈవేట సాగించింది.

సిరియాలో సాగించిన ప్రసంగాలలో నాసర్ ఇటీవల మధ్యప్రాచ్య వ్యవహారాలపై సోవియట్ యూనియన్ ధోరణులను, అరబ్ కమ్యూనిస్టుల కార్యకలాపాలను తీవ్రంగా విమర్శించారు. వారిపై పెద్ద దాడి లేవనెత్తిన విషయం పాఠకులకు విదితమే.

ప్రదర్శనల సందర్భంలో కైరోలో అనేకమంది నాసర్‌ను తిడుతూ, క్రుష్చేవ్‌ను పొగుడుతూ గోడలపై రాతలు అంటించబడ్డాయట. నాసర్ ఫొటోలను కూడ అనేకమంది చింపివేశారట. అధ్యక్షుడు నాసర్ కమ్యూనిస్టు వ్యతిరేక విధానాలను విమర్శిస్తూ ఆకాశరామన్న కరపత్రాలు కూడా పంచిపెట్టడం జరిగినది.

మచారియాకు 21 నెలల జైలు శిక్ష

కెన్యాట్టా కేసులో దొంగ సాక్ష్యమిచ్చిన ఫలితం

నైరోబీ, ఏప్రిల్ 4

జోమో కెన్యాట్టా కేసులో దొంగ ప్రమాణం చేసి అబద్ధపు సాక్ష్యం చెప్పినందుకుగాను రాసన్ బోగ్వా మచారియాకు నేడు 21 మాసాల జైలు శిక్ష విధించబడినది.

మావుమావు ఉద్యమాన్ని నిర్వహించినందుకుగాను కెన్యాట్టాకు 1953 సంవత్సరంలో 7 సంవత్సరాల జైలు శిక్ష విధించబడినది.

1952లో ప్రారంభమైన పై కేసు విచారణలో మాచారియా ముఖ్య సాక్షి. ఉచిత విద్య, ఉద్యోగాన్ని ఇవ్వజూపినదనీ, తనపై ఏదైనా వస్తే కాపాడగలమనీ ప్రభుత్వం హామీ ఇచ్చినట్టు మచారియా కోర్టులో ప్రమాణం చేసి సాక్ష్యం చెప్పాడు.

మాచారియాపై ఈ కేసు విచారణ రెండు మాసాలు జరిగినది.

శ్రీ క్రుష్చేవ్ ఇటీవల కొంతకాలం అస్వస్థుడైనారట

బాన్, ఏప్రిల్ 4

రష్యా ప్రధాని శ్రీ క్రుష్చేవ్ ఇటీవల అస్వస్థుడై ఒకసారి స్పృహకోల్పోయినట్టు పోలిస్కీలోని కమ్యూనిస్టు నాయకుడొకరు వెల్లడించారని వెస్టిమ్ అర్మనీ దినపత్రిక ఒకటి ప్రకటించినది.

కొంతకాలం విశ్రాంతి తీసుకోవలసిందిగా శ్రీ క్రుష్చేవ్‌ను డాక్టర్లు కోరిట్టు పై పత్రిక ప్రకటించినది. ఎక్కువ శ్రమించరాదనీ, ఐసెన్‌హోవర్ మాదిరిగా అప్పుడప్పుడు విశ్రాంతి తీసుకోవటం, గోల్ఫాట ఆడటం చేస్తుండవలసిందిగా శ్రీ క్రుష్చేవ్‌కు డాక్టర్లు సలహా ఇచ్చారట.

అరబ్ రిపబ్లిక్, ఇరాక్ విభేదాలు

అరబ్‌లీగ్ రాజకీయ సంఘం రాజీ ప్రయత్నాలు

బీరుట్, ఏప్రిల్ 4

ఇరాక్, ఇర్యు అరబ్ రిపబ్లిక్ విభేదాల పరిష్కారానికి అరబ్‌లీగ్ రాజకీయ సంఘం డెలిగేట్లు సకల ప్రయత్నాలు చేస్తున్నారని సమావేశం వర్గాలద్వారా తెలుస్తున్నది.

సంఘం ప్రయత్నాలు విఫలమైతే ఉభయ దేశాలమధ్య ప్రచారయుద్ధం తీవ్రమయ్యే ప్రమాదం కలదని పై వర్గాలవారు వెల్లడించారు

ఉభయ దేశాల మధ్య రాజీ కుదర్చటానికిగాను లెబనాన్, సౌదీఅరేబియా, సుడాన్ దేశాలతో ఒక సంఘాన్ని నియమించాలనే ప్రతిపాదనను రాజకీయ సంఘం నిన్న రెండు సార్లు రహస్యంగా సమావేశమై చర్చించినది

మధ్యాహ్నం సమావేశంలో ఇరాక్ పరిస్థితిపై తాజా ప్రకటనను చదివినట్టు అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి ప్రకటించారు.

పంచాయతీ ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ పోటీ చేయదట

వరంగల్, ఏప్రిల్ 4

డెమోక్రటిక్ పార్టీ పంచాయతీ సంఘాల ఎన్నికలలో పాల్గొనదని శ్రీ పాయగ్రీ వాచారిగారు నేడు ఇక్కడ ప్రకటించారు.

అర్హులైన అభ్యర్థులను సమర్థించటానికి డెమోక్రటిక్ పార్టీ నిశ్చయించినట్టు ఆయన తెలియజేశారు.

పార్టీ సమావేశాలు రేపు ఇక్కడ ప్రారంభం కానున్నవి. స్వ. వి.

తృతీయ ప్రణాళిక సన్నాహాలు

జాతీయ అభివృద్ధి మండలి సమావేశంలో చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

జాతీయ అభివృద్ధి మండలి సమావేశంలో నిన్నటి దినం తృతీయ పంచవర్ష ప్రణాళిక సన్నాహాలపై మూడు గంటల పాటు జరిగిన చర్చలో ప్రణాళిక నిర్వహణకుగాను జాతీయ ఆదాయం అభివృద్ధి చెందుతున్నకొద్దీ దేశంలో లభించే ఇనుములను ఎక్కువగా సమీకరించాలన్న విషయం అత్యంత ప్రాధాన్యత వహించినది.

ప్రత్యేకించి మానవ శక్తిని గరిష్ఠ ప్రమాణం వరకు వినియోగించుకోవాలని సమావేశంలో పాల్గొన్న పారంతా ఏకవాక్యంగా ఉద్ఘాటించినట్టు తెలుస్తున్నది

ప్రధాని నెహ్రూ తన ప్రారంభోపన్యాసంలో త్రింది వర్గాలలోని ప్రజల ప్రధాన అవసరాలను – ఎప్పుడో భవిష్యత్తులో వారి జీవితం బాగుపడుతుందని గాక – తీర్చే విషయాన్ని గూర్చి ప్రధానంగా ఆలోచించాలని అన్నారు

వచ్చే కొద్ది సంవత్సరాలలో వేతనాలు, ఆదాయాలపై ఒక విరమైన దృఢత్వాన్ని ప్రయోగించి, తద్వారా వచ్చిన అదనపు జాతీయ ఆదాయాన్ని ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాలని ఒక సూచన వచ్చినట్టు సమావేశంలో పాల్గొన్నవారు దానివిషయంలో సుముఖత కనపర్చినట్టు తెలుస్తున్నది.

దీనికి ప్రత్యామ్నాయంగా ఇన్సూరెన్స్ రూపంలో ప్రజలచేత నిర్బంధంగా డబ్బు నిలవ చేసేటట్టు చేయాలనీ, ప్రావిడెంట్ ఫండ్ రేటును నూటికి 6 1/4 నుంచి 8 1/3 వరకు పెంచాలనీ సూచనలు వచ్చాయి.

స్థానిక అభివృద్ధి కార్యక్రమాలను పంచాయతులు నిర్వహించేటట్టు చేయాలనీ, దీనికిగాను కొన్ని పన్నులను విధించే అధికారం గాని, భూమిశిస్తులో కొంత శాతం వాటాగాని వాటికి కేటాయించాలనీకూడా సూచనలు వచ్చాయి.

ప్రజల ముఖ్యావసరాలను తీర్చగలిగినప్పుడే వారిమధ్య మరం ఏర్పడగలదనీ అన్నారు

"పత్రికా వార్తలద్వారా అనేక కథల కోసకలను మనం వింటున్నాం. ఆహారానికి హాహాకారాలు, పాడుపడ్డ భూములు మొదలైనవి. కాని అందరికంటే ఎక్కువ అవసరాలు కలిగిన ప్రజలు ఈ పద్ధతిలో సంఘటితంగా తమ కోర్కెలను వెల్లబుచ్చటం సాధారణంగా జరుగదు. త్రోవగటానికి పరిశుభ్రమైన నీరు దొరకక బాధపడుతున్నారు కనీస నివాసావసరాలు కూడా తీరని వారు అనేకమంది ప్రజలు ఉన్నారు ఇతరులు అనేకమంది దేశంలో సామాన్య మానవుడి కంటె తమకు ఎక్కువ సదుపాయాలు కావాలని కోరుతుంటే వీరి కంఠం అరణ్యరోదనే వినపడదు వినపడదు కనుక వారిని (ప్రజలు) గూర్చి మనం ఎక్కువగా ఆలోచించి వారి ప్రధాన అవసరాలను తీర్చటానికి ప్రయత్నించాలి" అని అన్నారు శ్రీ నెహ్రూ

తృతీయ ప్రణాళికకు సంబంధించిన ప్రధాన సమస్యలపై చర్చను మద్రాస్ ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారు ప్రారంభించారు. ప్రజలలో డబ్బు మిగుల్చటాన్ని ఎక్కువ చేయటం ఎలాగా అన్న విషయాన్ని ముఖ్యంగా ఆలోచించాలని ఆయన అన్నారు. తృతీయ పంచవర్ష ప్రణాళికలో జాతీయ ఆదాయాన్ని ఎంత వరకు పెంచాలని అనుకున్నప్పటికీ ప్రతి మద్రాసు ఆర్థిక మంత్రి అన్నారు యేటా కొంత ప్రమాణంలో జాతీయ ఆదాయం పెరిగేటట్టు చేయాలని ఆయన అన్నారు. జాతీయ ఆదాయంలో సహకారాగం వ్యవసాయం కనుక గ్రామీణ ప్రజలు ఎక్కువగా విరాళం చేయక పోయినట్లయితే దేశం మొత్తంపై "సేవింగ్స్" డబ్బు ఆశించే పెరగదు కాబట్టి ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో పొదుపు "సేవింగ్స్"ను సమీకరించటానికి మార్గాలు ఆలోచించాలని అన్నారు.

దలైలామా ఇండియాలో ప్రవేశించిన కథనం

షిల్లాంగ్, ఏప్రిల్ 4

ఐదు రోజుల క్రిందట సరిహద్దులను దాటి ఆశ్రయం కోసం భారత దేశంలో ప్రవేశించిన టిబెట్ ఆధ్యాత్మిక నాయకుడు దలైలామా ఆదివారం మధ్యాహ్నానికి నేఫా ప్రాంతంలోని టవాంగ్ జేరగలరని అధికారికంగా తెలియవచ్చినది.

కొంత కాలం టవాంగ్‌లో ఉన్న తర్వాత దలైలామా బోమిడిల్లా వెళ్ళగలడని ఇక్కడ అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది. టవాంగ్ నుంచి బోమిడిల్లా వెళ్ళే దోవలో కామెంగ్ డివిజన్ రాజకీయ అధికారి కెప్టెన్ హర్మాందర్ సింగ్ దలైలామాకు అంగరక్షకుడుగా వెడతారు.

నిన్నటికి ఆయన సెలా కనుమ దాటుతున్నారు దలైలామా ఇంతవరకు దుర్గమమైన దారులన్నీ దాటి వచ్చారు 14 వేల అడుగులు నడిచి ఆయన ఈ కనుమ దాటవలసి ఉంటుంది. ఇంత వరకు ఆయన కాలినడకన వచ్చిన దారి అంతా హిమమయం. కొండలు, గుట్టలు మంచుచేత కప్పబడి దారి డొంకా కానరాకుండా ఉంటుంది. ప్రయాణం పూర్తి చేయాలంటే ఎంతైనా ఓపిక, శక్తి ఉండటం చాలా అవసరం.

టవాంగ్‌లో బౌద్ధులు అధిక సంఖ్యాకులు. దలైలామా తమవద్దకు రాగలడన్న వార్త టవాంగ్ ప్రజలకు అమితానందం కలుగజేసినది సకల గౌరవ మర్యాదలతో ఆయనకు ఘనస్వాగతమివ్వటానికి దలైలామా భక్తులు ప్రయత్నాలు చేస్తున్నారు. దలైలామా పట్ల అక్కడ ప్రజలకు గల భక్తి గౌరవాలు అపారం. దలైలామా తన భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించుకునేవరకు టవాంగ్‌లోని ఆశ్రమంలో కొంతకాలం గడపగలరని అధికార వర్గాల వారు అంటున్నారు.

దలైలామా శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు జరపటానికి ఆశ్రమంలో ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయి.

దలైలామా ప్రయాణిస్తున్న మార్గంలో ప్రకృతి వసంతశోభను ప్రదర్శిస్తూంటుంది. చల్లగాలికి మెల్లమెల్లన తల

[మిగతా 4 వ పేజీలో]

వేంకటేశ్వరఆయుర్వేదనిలయము
చింతలూరు
ఆలమూరు పోస్టు. తూర్పుగోదావరి జిల్లా
ప్రశస్తమైన ఆయుర్వేదౌషధములు లభించును.
ఆంధ్రదేశమందలిముఖ్యపట్టణములలో 38 బ్రాంచీలు కలవు
హైదరాబాద్ బ్రాంచ్: 712, సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్స్.

విళంబి నామ సంవత్సరం

ఆదివారం, ఏప్రిల్ 5, 1959
పాల్గుణ బహుళ త్రయోదశి
త్రయోదశి రా॥ 5-31
శతభిషం ము॥ 2-9
వర్జ్యం రా॥ 8-52 మొ॥ 10-33 వ॥

ఆంధ్రజనత

టెలిఫోన్: సెంబ్లీ
సంపాదక వర్గం: 4402
మేనేజ్‌మెంట్: 4950

ఆదివారం, ఏప్రిల్ 5, 1959

ఒరిస్సా మంత్రివర్గం

శాసన సభా కాంగ్రెస్ పక్షం నుంచి అయిదుగురు సభ్యులు రాజీనామా ఇవ్వటంతో (తర్వాత ముగ్గురు ఉపసంహరించుకొన్నప్పటికీ) ఒరిస్సా మంత్రివర్గం వ్యవహారాలు తిరిగి మళ్ళీ చిక్కుల్లో పడ్డాయి.

బడ్జెట్ సమావేశంలో ఆ మధ్య ఒక తీర్మానంలో ఓడిపోయి ఆ సందర్భంగా ఏర్పడిన ప్రమాద పరిస్థితి నుంచి ఒరిస్సా మంత్రివర్గం ఏదో ఒక విధంగా బైటపడిందనుకొంటే మళ్ళీ ఇంతలో ప్రతిపక్షాల వారు గాక స్వంత పార్టీ వారే మంత్రి వర్గంపై తిరుగుబాటు ప్రకటించటం చాలా తలనొప్పితో కూడిన విషయమే.

రాజీనామా ఇచ్చిన సభ్యులు మంత్రివర్గంపై ప్రాంతీయ పక్షపాతాన్ని ఆరోపించారట.

రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయదల్చుకొన్న రెండవ వైద్య కళాశాలను గంజాం జిల్లాలోని బరంపురంలో స్థాపించాలని కొద్ది రోజులుగా వారు ఆందోళన చేయటం, ప్రభుత్వం దానిని అంగీకరించక కళాశాలను పశ్చిమ ఒరిస్సాలోని బర్లా వద్ద స్థాపించాలని నిర్ణయించటం వీరి రాజీనామాకు కారణమని తెలుస్తున్నది. పశ్చిమ ఒరిస్సాలోని కటక్ వద్ద ఇంతకు ముందే ఒక కళాశాల ఉన్నదట. కాబట్టి రెండవ కళాశాలను దక్షిణ ఒరిస్సాలో స్థాపించాలని వారి వాదన.

కళాశాల స్థాపనకు సంబంధించిన స్వల్ప విషయం మీద రాజీనామా ఇవ్వటం ఎంత వరకు సమంజసంఅన్నవిషయం అలాఉంచి, వెంటనే మిగిలిన వారుకూడారాజీనామాలుఉపసంహరించక పోయినట్టయితే మెహతాబ్ మంత్రి వర్గానికి తిరిగి మళ్ళీ పెద్ద గండం ఏర్పడట్టే. జార్ఖండ్ పార్టీ వారితో కలిసి అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ ప్రతిపక్షాలవారిపై నాలుగుకంటే ఎక్కువలేదు. ఇట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ నుంచి ఇద్దరు సభ్యులు వెళ్ళిపోవటం జరిగిందంటే ప్రమాదావకాశం తప్పలేదనే అనుకోవాలి.

అధికార సమాచారం ప్రకారం అయితే రాజీనామా ఉపసంహరించకుండా ఉన్న ఇద్దర్ని తెక్కపెట్టకుండా శాసన సభ మొత్తం సభ్యులు 140 మందిలోను కాంగ్రెస్ పార్టీ బలం సభాపతి గాక 71 మంది వరకు ఉన్నట్టు చెప్పబడుతున్నది. ఏదేమైనా రాజీనామాలుఇచ్చిన అయిదుగురు సభ్యులలో మిగిలినవాళ్ళనికూడా ఒప్పించి, వారిచేత వాటిని ఉపసంహరింప జేయక పోయినట్టయితే కాంగ్రెస్ మంత్రి వర్గం అధికారంలో ఉండటం చాలా కష్టసాధ్యమైన పని. పైగా రాజీనామా ఇచ్చిన సభ్యులు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటామని ప్రకటించిఉన్నారు కనుక, వారు ప్రతిపక్షాలలో చేరటం గాని, ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశంగాని లేదు.

కొంతవరకు ఇది సంతోషించ దగినదేకాబట్టి పార్టీ నాయకుడు మెహతాబ్ సమయం మించకుండా మిగిలిన ఇద్దరిచేతకూడా రాజీనామాలు ఉపసంహరింపజేయటానికి పూనుకోవటంమంచిది.

పార్టీ విధానాలపై భేదాల వల్ల గాక కళాశాల స్థాపనకు సంబంధించిన స్వల్ప విషయాలపై రాజీనామా ఇచ్చి అధికారంలో ఉన్న తమ పార్టీ ప్రభుత్వాన్ని కొందరుసభ్యులు పడగొట్టటానికి పూనుకొనటం చాలా గర్హించ వలసిన విషయమే. అవివేకం కూడా.

అయితే ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావటానికే వారు అటువంటి చర్య అవలంబించినట్లు తెలుస్తున్నది కనుక పార్టీ నాయకుడు మెహతాబ్ వారికి నచ్చ చెప్పి రాజీనామాలు ఉపసంహరింప జేయటం రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా ఉత్తమమైన మార్గం. సభ్యులు కూడా తమ తొందరపాటును గ్రహించి దానిని సరిదిద్దు కోవాలి.

అగ్ర రాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశం పట్ల హేమర్‌షెల్డ్ హర్షం

ఐక్యరాజ్య సమితి, ఏప్రిల్ 2

త్వరలోనే అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల సమావేశం జరగబోతున్నందుకు, తర్వాతశిఖరాగ్రసమావేశం జరిగే అవకాశమున్నందుకు ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి డాగ్ హేమర్‌షెల్డ్ హర్షాన్ని ప్రకటించారు.

కాని, సంప్రతింపులలో ఈ ఆశాజనకమైన మార్పులు రావటానికి ప్రమాదం ఇంత పెరగ వలసి వచ్చింది అని ఆయన అన్నారు.

సంప్రతింపులు అవసరమే కాక చాలా ముఖ్యమైనవి కూడానని ఆయన అన్నారు.

ఈ సంప్రతింపులలో విలువైనది, ప్రాతదైనది ఒక విషయ ముంది. శాంతికి దోహదం చేసే ఏ చర్య అయినా సమితి లక్ష్యాలను సాధించటానికి తోడ్పడుతుంది. అందుచేత ఆ సంప్రతింపులు సమితి బయట జరిగినా ఆందోళన చెందవలసిన విషయ మేమీలేదు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "నా మట్టుకు నేను ఈ చర్చలు సమితి ప్రయోజనాలకు విరోధకర మైనవనిభావిస్తున్నాను. అవి ఎలా జరిగినా ఏ ఏర్పాట్ల ప్రకారం జరిగినా నాకు ఆనందకరం."

ఇటీవల రష్యాలో పర్యటించి వచ్చిన తర్వాత తొలిసారి విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతున్న శ్రీ హేమర్‌షెల్డ్ నల్ల సముద్ర తీరస్థ విశ్రాంతి కేంద్రం సోచిలో ఒక రోజు మకాం చేసిన సమయంలో రష్యా ప్రధాని నికిటా ఖ్రుశ్చేవ్‌తో తాము జరిపిన సంభాషణలు చాలా లాభదాయకంగా ఉన్నాయన్నారు.

ఏ యే విషయాలపై చర్చలు జరిపారని ప్రశ్నించగా బెర్లిన్, నిరాయుధీకరణ, అంతరిక్ష సన్నాహక సంఘం మొదలగు విషయాలతోపాటు అనేక ఇతర సమస్యలపైన కూడా చర్చ జరిపాము అని ఆయన చెప్పారు.

బ్రిటన్, రష్యాల మధ్య సాంస్కృతిక ఒప్పందం

పుస్తకాలు, పత్రికల విషయంలో

లండన్, ఏప్రిల్ 2

బ్రిటన్, సోవియట్ యూనియన్ మధ్య పుస్తకాలు, పత్రికలు పరస్పరం అందజేసుకోవటానికి సంబంధించిన ఒప్పందంపై బ్రిటిష్ కౌన్సిల్ ప్రతినిధులు, సోవియట్ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రతినిధులు నేడు సంతకాలు చేశారు.

పూర్వ విస్తరణ బ్లాకుల కేటాయింపు

ఆంధ్ర ప్రదేశానికి 18 బ్లాకులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

సమాజ వికాస సహకార మంత్రిత్వ శాఖ ఈ నెలనుంచి 200 పూర్వ విస్తరణ బ్లాకులను కేటాయించినది పూర్వ విస్తరణ బ్లాకు క్రింద రూ. 18,800 దాకా ఖర్చు చేయవచ్చును. కనీసం ఒక బ్లాకు అభివృద్ధికి అధికారి, ఒక వ్యవసాయ విస్తరణ అధికారి, 5గురు గ్రామ సేవకులు నియమించ బడతారు ఈ కాలంలో కార్యక్రమం ప్రత్యేకించి వ్యవసాయ రంగంలోనే సాగుతుంది.

రాష్ట్రాల వారీగా పూర్వ విస్తరణ బ్లాకులు ఈ విధంగా కేటాయించబడ్డాయి:— ఆంధ్రప్రదేశ్ 18; అస్సాం 5; బీహారు 28; బొంబాయి 27; మధ్యప్రదేశ్ 75; మద్రాసు 18; ఒరిస్సా 12; పంజాబు 7; ఉత్తరప్రదేశ్ 37, పశ్చిమ బెంగాల్ 15; కేరళ 5; మైసూరు 10; రాజస్థాన్ 8; హిమాచల్ ప్రదేశ్ 1; మణిపూర్ 1; త్రిపురా 1; నాగా పర్వతాలు టుయెన్సాంగ్ ప్రాంతం 2

ఈ నెలనుంచి 137 పూర్వ విస్తరణ బ్లాకులను ప్రథమ దశ బ్లాకులుగా మార్చడానికి కూడా మంత్రిత్వ శాఖ అంగీకరించింది.

ఆ విధంగా మార్చే బ్లాకుల వివరాలు ఇవి:— ఆంధ్రప్రదేశ్ 13; అస్సాం 5; బీహారు 17; మధ్యప్రదేశ్ 11; మద్రాసు 10; ఒరిస్సా 9; పంజాబు 6; ఉత్తరప్రదేశ్ 28; పశ్చిమ బెంగాలు 11; కేరళ 4; మైసూరు 8; రాజస్థాన్ 9; జమ్ముకాశ్మీర్ 6.

ప్రజల స్వావలంబక శక్తి, స్వయం సహాయాన్ని బట్టి, పూర్వ విస్తరణ బ్లాకులను ఏ ప్రాంతంలో ఏర్పాటు చేయాలి, ఏ పూర్వ విస్తరణ బ్లాకులను ప్రథమ దశ బ్లాకులుగా మార్చివేయాలి అనేది నిర్ణయించ బడుతుంది.

ఒక ప్రాంతంలో పూర్వ విస్తరణ బ్లాకును ఏర్పాటు చేసేముందు, లేదా, ఒక పూర్వ విస్తరణ బ్లాకును ప్రథమ దశ బ్లాకుగా మార్చివేసేముందు, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించే కొన్ని నిబంధనల ప్రకారం ప్రజల స్వయం సహాయ స్వావలంబక శక్తులను పరీక్షించడం అవుతుంది. ఆ ప్రాంతంలోని గ్రామీణులకు ముందుగా నోటీసుయివ్వడం అవుతుంది.

ప్రజల స్వావలంబక స్వయం సహాయ శక్తులను పరీక్షించడం అవుతుంది:— (1) గ్రామాలలో పారిశుద్ధ్యం, పరిశుభ్రత (2) ఎన్ని కంపోస్టు గోతులు తవ్వారు, ఎన్నిటిని వాడారుఅనేది; (3) పంచాయతీల విస్తృతి, అభివృద్ధి కార్యక్రమనిర్వహణలోప్రజలు వహించేబాధ్యతలు; (4) సహకార సంఘాల విస్తృతి, వాటిద్వారా అందజేయబడే పరపతి, సప్లైలు; (5) స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నిర్దేశించే ఇతర నిబంధనలు.

ప్రజల స్వయం సహాయ శక్తిని పెంపొందించే ఉద్దేశ్యంతో కేంద్ర సంఘం చేసిన నిర్ణయాన్ని అనుసరించి ఈనిబంధనలు నిర్దేశించ బడ్డాయి.

ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం

దీర్ఘవ్యాధులతో బాధపడే వారికి మరికొన్ని సౌకర్యాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

క్షుయవ్యాధి, కేన్సరువ్యాధి లేదా మానసికమైన రుగ్మతల నుంచి బాధపడుతున్న వారికి అసలు నిబంధనల ప్రకారం ఉన్న కాలానికన్న మరో 16 నెలలు సాధారణ ఛార్జీలో సగం రేటున వ్యాధికాలపు సొమ్ము చెల్లింపు సౌకర్యం, నిర్ణీత కాలాన్ని మించి ఒక సంవత్సరం పాటు చికిత్సా సౌకర్యం ఇవ్వాలని ఉద్యోగుల ప్రభుత్వ భీమా కార్పొరేషను నిశ్చయించారు. టి. బి. రోగులకు యిప్పటికి యీ సౌకర్యాలున్నాయి. నిన్న నిక్కడ కార్మిక ఉపాధి కల్పనా మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ పి. ఎం మీనన్ అధ్యక్షతన కింద కార్పొరేషను వారు సమావేశమయ్యారు.

క్షుయ, కేన్సరు, మరో రుగ్మతలనుంచి బాధ పడుతున్న వారిని యజమానులు తొలగించేయడం గాని, పనిలో నుంచి సంపివేయడం గాని ఒక సంవత్సరం కాలం వరకూ జరగకుండా ఉద్యోగుల భద్రత్వ భీమా పథకపు నిబంధనలిని సవరించడానికి సమావేశం ఆమోదించింది. ఇతర వ్యాధుల నుంచి బాధపడుతున్న వారికి యీ రక్షణ అరు నెలల వరకూ మాత్రమే వుంది.

పనిలో ప్రమాదాల వల్ల పక్షవాతానికి గురైనవారికి కృత్రిమమైన పళ్ళు కాళ్ళు అరేటు కట్టించాలని నిర్ణయించారు 1959-60 బడ్జెట్‌ను ఆమోదించారు

జర్మనీని తటస్థీకరించే ప్రసక్తే లేదు

నాటోకౌన్సిల్ సమావేశంలో లాయిడ్ ప్రకటన

వాషింగ్‌టన్, ఏప్రిల్ 2

యూరప్‌లో పశ్చిమ రాజ్యాలవారు తమ కర్తవ్యాన్ని వదులుకోవటమనే ప్రశ్నే లేదని. జర్మనీ సమస్యను పరిష్కరించవలసినదని ఇద్దరినీ తటస్థీకరించటం జరిగితే అదనన్నా ఘోరమయిన పొరపాటు మరొకటి ఉండదని బ్రిటిష్ విదేశాంగ కార్యదర్శి శ్రీ సెల్విన్ లాయిడ్ నేడు నాటో కౌన్సిల్ రహస్య సమావేశంలో అన్నారు.

బెర్లిన్, జర్మనీ, యూరప్ భద్రతకు ఐదు సూత్రాలను సిద్ధపరచిందని, బ్రిటిష్ ప్రభుత్వం దానిని లేశమాత్రమయినా వదులుకోటానికి ఇష్టపడదని ఆయన అన్నారు.

ఈ ఐదు సూత్రాలలో ఒకటి పశ్చిమ బెర్లిన్ స్వాతంత్ర్యాన్ని కాపాడాలన్న దృఢ నిశ్చయం.

బ్రిటిష్ ప్రభుత్వం నాటోను బలపరచవలసిన చర్యలను, యూరప్ నుంచి అమెరికన్, బ్రిటిష్, కెనడియన్ దళాల నిష్క్రమణకు దారితీసే చర్యలను ఎంతమాత్రం అంగీకరించజాలదని ఆయన అన్నారు.

ఈ నిర్ణయం సైన్యాలకు, ఆయుధాలకు రెండింటికి వర్తిస్తుంది.

ఆదాయాన్నిబట్టి హరిజన విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు

ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు పరచరాదని విజ్ఞప్తి

సికిందరాబాద్, ఏప్రిల్ 8

తలిదండ్రుల ఆదాయాన్నిబట్టి హరిజన విద్యార్థులకు స్కాలర్‌షిప్పుల నిచ్చే పద్ధతిని రద్దుచేయించటానికిగాను హరిజన ప్రతినిధుల సమావేశం ఒకటి శ్రీ వి. నరసింహులు అధ్యక్షతలో జరిగినది.

సమావేశకర్త శ్రీ జె. పి. కాళీనాథం మాట్లాడుతూ హరిజన సంఘం తదితర సంస్థలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వద్దకు పంపిన ప్రాతినిధ్యం ఫలితంగా తలిదండ్రుల ఆదాయాన్నిబట్టి హరిజన విద్యార్థులకు స్కాలర్‌షిప్పులిచ్చే పద్ధతిని ప్రవేశపెట్టడం వల్ల సంవత్సరానికి రూ. 2 లక్షలు మిగులుతాయి అని అన్నారు.

తర్వాత సమావేశం వెంటనే ఒక "చర్యా సంఘాన్ని" స్థాపించటానికి, రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, సాంఘిక సంక్షేమ మంత్రి వద్దకు ప్రాతినిధ్యాలు పంపటానికి నిర్ణయించినది.

తలిదండ్రుల ఆదాయాన్నిబట్టి స్కాలరుషిప్పు లిచ్చే ఈ పద్ధతి ప్రస్తుతం ఆంధ్ర ప్రాంతంలో అమలులో ఉన్నది. దీనిని తెలంగాణాకు వర్తింపజేయటానికి తెలంగాణాలో హరిజనులకు స్కాలరుషిప్పు లిచ్చే పద్ధతిని ఆంధ్రకు వర్తింపజేయటం మంచిదని, ఆంధ్ర హరిజనుల పరిస్థితి తెలంగాణా హరిజనుల పరిస్థితి కంటె ఏ విధంగాను మెరుగుగా లేదని సమావేశం అభిప్రాయ పడినది.

— ఎ. ఎస్. ఎస్.

రసాన్ని కోల్పోయినా మాణిక్యంలా పనికివచ్చే చెరుకు పిప్పి

మ్యూర్గ్రాస్, జాజ్, సంగీతం, "డిక్సీలాండ్" సంగీతం, పెద్ద పెద్ద తోటలు, ప్రత్తి, చెరుకు పరిశ్రమలకు అమెరికాలోని దక్షిణాది రాష్ట్రం లూసియానా ప్రసిద్ధికెక్కింది. ఇటీవల మరో పరిశ్రమలో కూడా ఈ రాష్ట్రంపై పైచెయ్యిగా పరిగణింపబడింది దీనిని ఒకప్పుడు ఎందుకూ పనికిరాని పదార్థంగా పారవేసిన చెరుకు పిప్పి ఈనాడు మాణిక్యంలాగ ఉపయోగపడుతున్నది.

న్యూ అర్లియన్స్ చుట్టూ ఉన్న భారీ చెరుకు పరిశుద్ధ కర్మాగారాలలో ఈ పిప్పిని పంట చెరుకుగా ఉపయోగించేవారు. ఈనాడు దీనిని బాటల నిర్మాణంలోనూ, చాలా గృహ పరికరాలు తయారీలోనూ విరివిగా వాడుతున్నారు ఆర్థిక పరిస్థితులు, శాస్త్రజ్ఞుల పరిశోధనల ఫలితంగా చెరకు పిప్పి ఎంతో ప్రయోజనకారిగా పరిగణించబడుతున్నది చెరకు పిప్పిని కేవలం వంట చెరుకులా కాల్చివేయటం కంటే, ఒక అట్టలాగ తయారుచేసి విద్యుద్ఘాత రక్షణ కవచంగా ఉపయోగించవచ్చునని 1921 లో సెలోటెక్స్ కంపెనీ నిరూపించింది 1952 లో అమెరికా వ్యవసాయశాఖకు చెందిన రెండు లేబొరేటరీలలో జరిగిన పరిశోధనల ఫలితంగా ప్లాస్టిక్ పదార్థాల తయారీలో చెరుకు పిప్పిని కూడా ఉపయోగింపవచ్చునని నిరూపించారు. కాగితాన్ని కూడా చెరుకు పిప్పితో తయారుచేయ వచ్చునన్న విషయం ఎన్నో సంవత్సరాల తర్వాత గానీ బయట పడలేదు.

చెరుకు పిప్పితో కాగితంగుజ్జు (పల్పు) తయారుచేసే పరిశ్రమ 1879లో కనిపెట్టబడినప్పటికీ 1939 నుంచి మాత్రమే కలపగుజ్జుతో తయారుచేసే వస్తువులను చెరకుపిప్పితోకూడా చేయవచ్చునన్న విషయమైపై దృష్టి సారించి ఆలోచించ సాగారు. అమెరికాలో పెరుగుతున్న జనాభా అవసరాలకు, ఆర్థిక విధానాలకూ కలప సరిపడా తట్టుకోలేక పోతున్న రోజులలో చెరకు పిప్పి అత్యంత ప్రాముఖ్యంగా పరిగణింపబడ సాగింది. అమెరికాలో దేశాలలో కలప నుంచి తయారు చేసే వంతు పెరిగి పిప్పిని చెరకునుంచి ఒక్క ఎగుమతిలోనే ఉత్పత్తి చేయవచ్చునని లూసియానా సుగర్ ప్రొడ్యూసర్స్ ఫెడ్ 1947 లో గుర్తించ గలిగింది.

కొయ్య గుజ్జుకు బదులు చెరకు పిప్పి గుజ్జును, బాలెంటైన్ పల్పు అండ్ పేపర్ కంపెనీ విభాగం వారైట్ కార్పొరేషన్ విరివిగా ఉపయోగించ సాగింది 1953 లో లూసియానా రాష్ట్రం లాక్ పోర్టులో ఈ సంస్థ కాగితం మిల్లును నిర్మించి ఏడాదికి 26,000 టన్నులకు పైగా చెరకు పిప్పి కాగితం తయారు చేయ సాగింది

అప్పటి నుంచీ ఎన్నో పరిశోధనలు జరిగి పిప్పితో తెల్లనినును పైనకాగితం, గోడపట్టు, మెటో పాడ్లు, టిష్, ప్రింటింగ్ పేపర్లు, అమెరికా ప్రభుత్వ పన్నుల లెక్కల ఫారాలు, తయారు చేయ సాగారు. ఎంతకాలంలోను పనికి వచ్చే విధి కాగితాలు, టిస్యూ పేపర్లు, పేపర్ కర్ చీపురు, వాక్స్ పేపర్, డాయిలీలు, కూడిక మిషన్ కాగితపు చుట్టలు, చీట్లు, పేపరు కప్పులు, 25 దిన పత్రికలకు కావలసిన న్యూస్ ప్రింట్ వీటన్నిటినీ లాక్‌పోర్ట్ మిల్లు తయారు చేస్తున్నది.

లూసియానా న్యు అర్లియన్స్ నుంచి, మేరెరోకు వెళ్ళేదారిలో మిసిసిపి నది ఒడ్డున సెలోటెక్స్ కార్పొరేషన్ బ్రహ్మాండమైన ఫ్యాక్టరీని నిర్మించి ఈనాడు ఆధునిక అమెరికన్ గృహాలలో ఉపయోగింపబడే అనేక వస్తువులను చెరుకు పిప్పితో తయారు చేస్తున్నది. శబ్ద అదరాలు ఉండేటందుకూ, హోటళ్లు, సభా మందిరాలు, ప్రేక్షకులు కూర్చునే ఆడిటోరియములు, రేడియో టెలివిజన్ స్టూడియోలలో ప్రతిధ్వని రాకుండా ఉండేటందుకూ సెలోటెక్స్ ఎక్కువగా ఉపయోగింపబడుతున్నది.

కాంక్రీటు రోడ్లను వేసేటప్పుడు చెరుకు పిప్పిఎంతో ఉపయోగపడుతున్నది. దీనిని అస్ఫాల్టుతో కలిపి కొత్త కాంక్రీటు బ్లాకుల మధ్య శీతోష్ణస్థితుల మూలంగా కలిగే పెరుగుడు తరుగుడులకు తట్టుకొనే పదార్థంగా ఉపయోగిస్తున్నారు.

అన్నిటికంటే ముఖ్యంగా ప్లాస్టిక్ పరిశ్రమ రంగంలో ఎందుకూ పనికిరాని దెత్తగా పారవేయబడిన చెరుకు పిప్పి అత్యంత ప్రయోజనకారిగా విస్తరించుకొన్నది. రసాయనిక విధానం ద్వారా రెసిన్‌గా దీనిని రూపొందించి యంత్రం భాగాలు మొదలు గ్రామఫోను రికార్డుల వరకూ తయారు చేస్తున్నారు. చెరకు పిప్పి రెసిన్‌తో ఎలక్ట్రికల్ పిక్చర్లు, గాస్కెట్లు, వినకరర్ల రెక్కలు, ప్లాస్టిక్ సేఫ్టీ హెల్మెట్లు, సీసామూతలు, ఇస్త్రీ పెట్టెల హాండిల్లు మొదలైన అనేక పరికరాలు తయారు చేస్తున్నారు.

చెరుకు పిప్పి చాలా ఎక్కువగా పొరికే దేశాలలో వివిధ వస్తువులను ఇంకా చౌకగా దీనితో తయారుచేయ పూనుకుంటారా? అనే ప్రశ్నకు సమాధానం ఇది ఆర్థిక వ్యవస్థపై ఆధారపడి ఉంటుందని వాలెంటైన్ పల్ప్ అండ్ పేపరు కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఎడ్వర్డు ఎల్. పవెల్ అన్నారు

కలప, తదితర వాటి గుజ్జుతో తయారు చేయబడిన వస్తువులతో సరిసమానంగా లేదా అంతకంటే నరసంగా చెరుకు పిప్పితో తయారు చేయబడిన వాటిని విక్రయించి ఎంతో లాభాలు పొందవచ్చు

చెరుకు పంట భారతదేశం నుంచి బరోపాకూ తదితర పశ్చిమరాజ్యాలకూ విస్తరించింది. అమెరికాలోకంటే కొస్తాలో ఉత్పత్తయ్యే చెరుకు కంటే భారతదేశంలో అరు రెట్లు పండుతుంది. కాని ఇండియాలో ఎదురు సహాయక్రమ ఇబ్బందులు ఉన్నాయి.

సాంఘిక సంక్షేమం:

దేశ వ్యాప్తంగా జరుగుతున్న కృషి వివరాలు

రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహా మండలుల అధ్యక్షుల పంచమ వార్షిక సమావేశం న్యూఢిల్లీలో నాలుగు రోజుల పాటు జరిగి మార్చి 21 న సమాప్తం అయింది. ఈ సమావేశంలో చదివిన నివేదికలను బట్టి వివిధ రాష్ట్రాలలో కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి సహాయంతో ప్రారంభించ బడిన ఆయా పథకాలు సంతృప్తికరంగా సాగుతున్నట్లు తెలుస్తున్నది.

విరాళాల కార్యక్రమం

1958 ఆగస్టు నుంచి 1959 ఫిబ్రవరి వరకు మహిళలు, శిశువులు, వికలాంగులు మొదలైన వారి సంక్షేమం నిమిత్తం కృషి చేసే 4,513 సంస్థలకు మొత్తం రూ 1,64,84,497 హార్దిక విరాళాలు మంజూరు చేయబడ్డాయి. 1959 ఫిబ్రవరి వరకు 678 సంస్థలకు రూ 1,27,43,620 దీర్ఘకాలిక విరాళాలు మంజూరు అయాయి. వీటిని 1961 మార్చి లోపల వినియోగించుకోవచ్చును. 1959 మార్చిలో సుమారు 580 సంస్థలకు రూ 43 లక్షలు మంజూరు చేశారు. దీనితో మొత్తం 5,150 సంస్థలకు రూ. 3,30,28,117 విరాళాలు మంజూరు చేసినట్లయింది.

సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను అమలు జరిపే నిమిత్తం ఆర్థిక స్తోమతు లేని స్వచ్ఛంద సంస్థలకు మండలి విరాళాలు యిస్తుంది

గ్రామీణ సంక్షేమ విస్తరణ ప్రాజెక్టులు

1958 డిసెంబరు 31 వరకు సుమారు ఇరవయ్యైదేసి గ్రామాలకు వర్తించే 444 సంక్షేమ విస్తరణ ప్రాజెక్టులు 21 రాష్ట్రాలలోను, కేంద్రపాలిత ప్రాంతాలలోను నెలకొల్పబడ్డాయి. ఈ ప్రాజెక్టులలో 2,258 కేంద్రాలు ఉన్నాయి. ఇవి 100.74 లక్షల జనాభా గల 11,912 గ్రామాలకు ఉపకరిస్తున్నాయి.

444 ప్రాజెక్టులలోను 1,591 బల్వాడీలు, 1,240 చదువనూ వ్రాయనూ నేర్చే తరగతులు, 1,288 మాతా శిశు కేంద్రాలూ, 1496 కళాశాస్త్ర తరగతులు ఉన్నాయి. ఈ కేంద్రాలను 2099 మంది గ్రామ సేవికలూ, 1,591 వృత్తి ఉపాధ్యాయులూ, 1,504 మంది దాయీలూ, 330 మంది ముఖ్య సేవికలూ, 218 మంది మంత్రసానులూ నిర్వహిస్తున్నారు.

ఈ ప్రాజెక్టులను నిర్వహించే 21 రాష్ట్ర మండలులలో 193 మంది అనధికార సభ్యులు వీరిలో ఎక్కువమంది స్త్రీలే 48 మంది అనధికార సభ్యులు ఉన్నారు

1959 ఫిబ్రవరి 28 వరకు పురుష్పేరితో సహా 14 రాష్ట్రాలలోను, కేంద్ర పాలిత ప్రాంతాలలోను సమాజాభివృద్ధి బ్లాకులలో 113 సంక్షేమ విస్తరణ ప్రాజెక్టులు ప్రారంభించ బడ్డాయి. ఈ ప్రాజెక్టులలో 928 కేంద్రాలు ఉన్నాయి. 11,900 గ్రామాలలో నివసించే 75.40 లక్షల మంది స్త్రీలకు ఈ ప్రాజెక్టులు ఉపకరిస్తున్నాయి

సాంఘిక విద్యా వ్యవస్థాపకులతో సహా 2,552 మంది సిబ్బంది ఈ ప్రాజెక్టు ప్రాంతాలలోని మహిళలు, శిశువుల సంక్షేమానికి పాటుపడుతున్నారు.

ఈ ప్రాజెక్టులకయే డబ్బులో నూటికి 50 వంతులు కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి ఇస్తుంది రాష్ట్ర ప్రభుత్వాలు నూటికి 25 వంతులు భరిస్తాయి; మిగతా 25 వంతులు స్థానిక జనాభా నుంచి సేకరించవలసి ఉంటుంది. స్థానిక జనాభానుంచి డబ్బు సేకరించడం చాలా కష్టంగా ఉందని, అయినా ఇందుకోసం కృషి జరుగుతోందని, రాష్ట్ర అధ్యక్షులలో పెక్కుమంది తమ నివేదికలలో తెలియజేశారు. 1959 ఫిబ్రవరి 28 వరకు 454 ప్రాజెక్టులలో 741 కేంద్రాలకు కేంద్ర మండలి రూపాయలు 24,49,960 విడ్డింగు గ్రాంట్లక్రింద మంజూరుచేసింది. స్థానిక జనాభానుండి భవనాలకు 231.80 ఎకరాల భూమి, రూ. 13,71,586 విరాళాలు సేకరించడం అయింది.

అనేక చిక్కులు ఉన్నప్పటికీ, ప్రాజెక్టు సంతృప్తికరంగా సాగుతున్నాయి. పురుషేరిలో ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసిన మాతా శిశు సౌకర్యాలు ప్రజలు సద్వినియోగం చేసుకున్నవారు పాత్రం అయాయి

ఆయా ప్రాంతాలలో ప్రచారంలో ఉన్న వృత్తులకు పోత్సాహం ఇవ్వడమే గాక కొత్త పరిశ్రమలనేకం ప్రారంభిస్తున్నారు. ముడి సరుకు సరఫరా, తయారీ సరుకు విక్రయం నిమిత్తం కొన్ని ప్రాజెక్టులలో సహకార సంఘాలు గూడా ఏర్పాటు చేయబడ్డాయి

కుంజాలతో చెరుకుపిప్పి గుంజుకంటే అనేక వస్తువులు చౌకగా తయారుచేసే అవకాశం ఉన్నది.

కలప అధికంగా పరగని సంప్రదాయ సిద్ధంగా తరతరాలుగా చెరుకు పండిస్తున్న ఉష్ణమండలం, అర్ధోష్ణ మండలం ప్రాంతంలో చెరుకు పిప్పి ఉపయోగం చాలాఎక్కువగాఉంటుందని పవెల్ విశ్వసిస్తున్నారు.

జానపద నృత్య ప్రదర్శనలు, జానపద పాట కచేరీలు మొదలైన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. స్థానిక సంస్థలలో వివిధ కేంద్రాలలోని బాల బాలికల చేత ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు.

పట్టణ సంక్షేమ విస్తరణ పథకాలు

పట్టణ ప్రాంతాలలో 72 సంక్షేమ విస్తరణ పథకాలను ఇదివరకే మంజూరు చేశారు రెడ్‌క్రాస్ సొసైటీ, రోటరీ క్లబ్బు, భారత సేవక్ సమాజ్ వంటి సంస్థల సహకారంతో, వీటిలో అనేకం ఇదివరకే అమలు జరుపబడుతున్నాయి. ఈ ప్రాజెక్టులు 14 రాష్ట్రాలలోను, కేంద్ర పాలిత ప్రాంతాలలోనూ నెలకొల్పబడ్డాయి. మురికివాడాలలో నివసించే కుటుంబాలకు ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రాథమిక సంక్షేమ సౌకర్యాలు కల్పించబడుతున్నాయి. దేశంలోని ఆయా ప్రాంతాలలో ప్రారంభించిన నాలుగు నిప్పు పెట్టెల ఫ్యాక్టరీలు అభివృద్ధి చెందుతున్నాయి. మొత్తం సుమారు 3000 మంది మహిళలు ఈ నిప్పుపెట్టెల ఫ్యాక్టరీలలో పనిచేస్తున్నారు. పశ్చిమ బెంగాలు, బొంబాయి వంటి కొన్ని రాష్ట్రాలలో దిగువ తరగతి మహిళలు కొన్ని పరిశ్రమలకుపనికి వచ్చే వివిధ వస్తువులను స్వగృహాల్లో తయారుచేసి వాటిని ఆయా పరిశ్రమలకు సరఫరా చేయడానికి వీలుగా ఏర్పాట్లు చేయబడ్డాయి. ఈ వృత్తుల ద్వారా సన్నకారు కుటుంబాల వారు తమ ఆదాయాన్ని పెంచుకోడానికి వీలు అవుతుంది.

శిక్షానంతర సంరక్షణ గృహాలు, ఉత్పత్తి సంస్థలు

1959 ఫిబ్రవరి 48 వరకు వివిధ రాష్ట్రాలలో 43 శిక్షానంతర సంరక్షణ గృహాలు, 119 ఆశ్రయాలూ మంజూరుచేయ బడ్డాయి. 43 సంరక్షణ గృహాలూ, 65 ఆశ్రయాలూ పనిచేయడం ప్రారంభించాయి.

నైతిక పతనం నుండి సంరక్షించబడిన స్త్రీలు, పెళ్ళికాకుండానే సంతానాన్ని కన్న స్త్రీలు, జైలు నుండి విడుదల అయిన ఖైదీలు, బాల నేరస్థులు, అనాథలు, మొదలైన వారి పునరుద్ధరణ నిమిత్తంఈ సంస్థలు నెలకొల్పబడ్డాయి ఈ గృహాలకు అనుబంధంగా ఉత్పత్తి సంస్థలు గూడా ఉంటాయి. ఆ గృహాలలో నివసించే మహిళలకు ఈ సంస్థలల

కావలెను

విదేశీ తయారీ అధునాతన క్రెడిట్ ప్రింటింగ్ మెషీనును నడపగల సామర్థ్యం గల మెషీన మెన్-కమ్-మెకానిక్ కావలెను. కలరు, బ్లాక్ ప్రింటింగ్‌లో అనుభవజ్ఞుడై ఉండాలి. యోగ్యతను, అనుభవాన్ని బట్టి జీతం ఇవ్వబడును. షరతులు ఖాబ్ ప్రెస్, కేరాఫ్ నియాసత ఉర్దూ దిన పత్రిక, మొజంజాహి మార్కెట్ రోడ్, హైదరాబాద్.

అమ్మకమునకు విశాలమైన భవనం

ఉస్మాన్‌గంజ్, ముజంజాహి మార్కెట్‌లనుంచి ఒక ఫర్లాంగు దూరంలో గోడౌనుకుగాని లేక ఫ్యాక్టరీకిగాని అనుగుణ్యంగా నున్న ఒక భవనం సమంజసమైన నిబంధనలపై అమ్మకానికి గలదు. పెద్ద పెద్ద, గదులు, విశాలమైన ఖాళీస్థలం. వివరాలకు: బాక్స్ నెం. 600, రెహనుమా-ఎ-దక్కన్ పత్రిక అఫ్‌జల్ గంజ్, హైదరాబాద్.

ప్రపంచములో ఎవరినీ పిచ్చివాళ్ళగా ఉండనివ్వను

చికిత్సకయ్యే ఖర్చు నెలకు రు. 75.

మెంటల్ ఆయిల్ కు రు. 4

హకీమ్ మనోహర్‌లాల్ మిశ్రా

పిచ్చి ఆసుపత్రి, చౌక్ మైదాన్ ఖాన్, చార్ మినార్, హైదరాబాద్-వ.

నేడే చూడండి!

భాస్కర్ ప్రొడక్షన్స్ వారి

భ్రతుకు తెరువు

నాహత్ మహల్ ముషీరాబాద్

ఆటల సమయాలు: 2-15, 6-00 9-3

-ఉదయశ్రీ టాకీస్-

ఆఖరి 4 రోజులు!

సెసిల్ బి. డీమిల్లీ సమర్పించు

దిటెన్ కమాండ్‌మెంట్స్

"THE TEN COMMANDMENTS"

టెక్నికలర్ విస్టావిజన్

PLAZA ప్లాజా సికింద్రాబాద్ ఫోన్: 6555

నేడు 3 ఆటలు: ఉ॥ 10-1, సా॥ 5-00, 8-5

4వ దిగ్విజయ సంయుక్త వారం!

రామచంద్ర ప్రొడక్షన్స్ వారి

ఇల్లాలి అదృష్టమే యింటికి భాగ్యము

దీపక్ మహల్ హైదరాబాద్ మినర్వా సికింద్రాబాద్

ఆటల సమయాలు: 2-45, 6-00, 9-30

(Trupix) - శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్ -

12 వ దిగ్విజయ సంయుక్త వారం!



జమరుచ్ హైదరాబాద్

ఆటల సమయాలు: 3-00, 6-15, 9-30

(Trupix) — జగత్ పిక్చర్స్ రిలీజ్ —

నక్షత్ర ఫలితాలు

టి. యస్. పి. శాస్త్రి

ఏప్రియల్ 5 నుంచి ఏప్రియల్ 11 వరకు

ధరలు: వెండి, బంగారాలు చురుకుగా ఉండును. ప్రత్తి, నూలు 7 వరకు తేజి 8 నుంచి మంది. నూనెలు, వేరుశనగపప్పు నిలకడ ఉండవు. 9మంది. ధాన్యాలు, అపరాలు మార్పులుండవు.

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1)

ఈవారం మీకు సంతోషంగా గడిచిపోతుంది. బంధువులవల్ల ఖర్చులు మతులు పొందడం, విందులు అనుభవించడం జరుగుతుంది. డబ్బు చిక్కు లుండవు కొంతవరకు పుణ్య కార్యాలకు ఖర్చు అవుతుంది. ఆప్తుల సహాయం సులభంగా లభిస్తుంది. విందులు, వినోదాలు అనుభవిస్తారు. మీరు ఎదురుచూస్తున్న మనుష్యులు మీ దగ్గరకే వస్తారు. ఆరోగ్యం బాగుంటుంది సంతాన విషయంలో స్వల్ప అసంతృప్తి కల్గుతుంది. స్థిరాస్తి వల్ల అనుకూలం పొందుతారు. కోర్టు వ్యవహారాలలో శ్రమ పెరుగుతుంది. అధికార్లవల్ల ఉపకారం పొందుతారు. కుటుంబంలో ఉత్సాహంగా ఉంటుంది. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహంగా ఉండును. ఉద్యోగంలో విశ్రాంతి ఉండదు 5 పెద్దల దర్శనం, విలాస కాలక్షేపం, 6, 7, 8 డబ్బు ఖర్చు, బద్ధకం, నిష్ఠూర్యాలు, 9, 10 సంతోషం, బహుమతులు, వినోదాలు, 11 అశాంతి, అనుమానాలు.

వృషభం

(కృత్తిక 2,3,4 రోహిణి, మృగశిర 1,2)

మీరు డబ్బును గురించి ఎక్కువగా ఆలోచనలు జరుపుతారు. కుటుంబ ఖర్చులు పెరుగుతాయి మీరు ఎంత జాగ్రత్త కాలక్షేపం చేసినా మీకు నిష్ఠూర్యాలు తప్పవు, త్రిప్పట ఎక్కువగా ఉంటుంది. కుటుంబంలో పుణ్య శుభ కార్యాలు నెరవేరును. అధికారులను కలుసుకుంటారు పిల్లల ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండండి దూర దేశంనుంచి ప్రోత్సాహకరమైనవార్తలు వచ్చును. శుభ కార్యాలోచనలకు గాను అటంకాలు వచ్చును. వృత్తివ్యాపారాలు గౌరవంగా సాగిపోవును ఉద్యోగములో సంతోష ముంటుంది 5 నుంచి 8 వస్తువాహనాలు, బంధుత్వాక, శుభవార్తలు, గొప్పవారి దర్శనం, 9, 10 త్రిప్పట, దండుగ ఖర్చులు, నీరుత్సాహం, 11 గౌరవం, ఆప్తుల సహకారం, మనోధైర్యం.

మిథునం

మృగశిర 3, 4 ఆరుద్ర పునర్వసు 1,2,3)

ఈ వారంలో మీకు ఆందోళన అనుమానాలు ఎక్కువ. మీకు తెలియకుండా తెరవెనుక ఏదో జరుగుతోందని, దాని వల్ల అపకారం వస్తుందనే సందేహాలేర్పడుతాయి. డబ్బుచాలక ఇబ్బంది పడతారు, మీ ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవాలి పిల్లలను నిష్ఠూరపరచలేక పోతారు బంధుమిత్రుల ఖర్చు ఎక్కువగా ఉంటుంది. మీ ఉదారత్వం వల్ల కొంత నష్టపడతారు. సిబ్బంది బంధువుల నుంచి ఆందోళన కరమైన వార్తలు వచ్చును. ప్రయాణాలు సాగవు. స్థిరాస్తికి సంబంధించిన వ్యవహారాలు ఒక నిర్ణయానికి వస్తాయి ఉద్రేకం రాకుండా మనసును అదుపులో ఉంచుకోండి. వృత్తివ్యాపారాలు గౌరవంగా సాగును. ఉద్యోగంలో శుభవార్తలు వింటారు 5 అవమానం, మనోచాంచల్యం, 6 నుంచి 10 వరకు విందులు, వినోదాలు, ధర్మకార్యాలు, అధికార్ల దర్శనం. 11 డబ్బు ఖర్చు, పొరపాట్లు, త్రిప్పట.

కర్కాటకం

(పునర్వసు 4 పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో ఇతరుల దృష్టికి మీరు సుఖంగా ఉన్నట్లు కనపడతారు. ఒక రకంగా కాలం అనుకూలంగా ఉంది మీరు ఇతరుల మనసు నొప్పించకుండా కాలంగడపడానికి ప్రయత్నిస్తారు, అయితే అడుగడుగుకు ఏవో అవాంతరాలు ఎదుర్కొన వలసివస్తుంది. అందుకు తగిన ఓర్పు శాంతిమీకు భగవంతుడు చేకూరుస్తాడు. డబ్బు ఇబ్బందులుంటాయి. అవసరానికి ఏదోవిధంగా సర్దుబాటు చేయక తప్పదు. సంతానంతో అభిప్రాయ భేదాలు రావచ్చు. నూతన పరిచయాలు చేస్తారు. గౌరవ మర్యాదలకు లోటుండదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహంగా ఉండును. ఉద్యోగంలో అధికార్లతో అనుకూలత ఉంటుంది 5 నుంచి 8 అనారోగ్యం, వివాదాలు డబ్బుఖర్చు, త్రిప్పట, 9,10,11 సంతోషం, ఆదాయంలో పెరుగుదల, కార్యజయం, వినోదకాలక్షేపం.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1)

గత వారం కంటే ఈ వారం మేలుగాకనపడును. అశాంతి ఉన్నా కొంత ధైర్యం కల్గుతుంది. కుటుంబంలో ఒకరి మాట ఒకరికి పొసగదు. మీ అంచనా కంటె ఖర్చులు ఎక్కువ అవుతాయి మీరు ఎంత శ్రమపడినా ఎవరూ సంతోషపడరు. ఆరోగ్యం బాగుంటుంది. బంధుమిత్రులతో కాలం గడుపుతారు. వ్యవహార సందర్భాలలో గడ్డుస్థితి తొలగిపోయి ఒక మార్గానికి తేవడానికి ప్రయత్నిస్తారు. సంఘ వ్యవహారాలు, గవర్నమెంటు ఆఫీసు పనులు అనుకూలంగా నెరవేరుతవి. వృత్తి వ్యాపారాలలో పొత్సాహంగా ఉంటుంది. ఉద్యోగం గౌరవంగా జరిగిపోతుంది. 5 దైవ చింతన, ద్రవ్యప్రాప్తి, సుఖ భోజనం, 6 నుంచి 10 అశాంతి. త్రిప్పట, అకాల భోజనం, వివాదాలు, 11 కార్యసాధన, స్త్రీ సుఖం, ఉత్సాహం, లాభం.

కన్య

(ఉత్తర 2,3,4 హస్త, చిత్త 1,2)

ఈ వారం మీకు ప్రోత్సాహంగా ఉంటుంది. శుభ కార్యాలకు సంబంధించిన వయత్నాలు అనుకూలించును. బంధుమిత్రాదుల కోసం ప్రయాణాలు చేయవలసి ఉంటుంది. అందువల్ల కొంత శ్రమపడినా ఫలితం అనుకూలంగా ఉంటుంది స్వంతపనులు మానుకొని ఇతరులకు ఉపకారం చేస్తారు. స్థిరాస్తికి సంబంధించిన పనులు కలిసిరావు. సుఖంతక్కువ ఆరోగ్య విషయాలలో శ్రద్ధగా ఉండాలి. స్పెక్యులేషన్ లాభించదు. డబ్బు ఇబ్బందులుండవు. విందులో పాల్గొంటారు. వృత్తి వ్యాపారాలు లాభించును. ఉద్యోగంలో అభివృద్ధి సూచనలు కన్పిస్తాయి. 5 నుంచి 8 వస్తువాహనాలు ధన లాభం, శుభ వార్తలు, బంధుమిత్ర సమావేశం, 9,10,11 అసంతృప్తి. వృథా ఖర్చులు, నిష్ఠూర్యాలు, త్రిప్పట.

తుల

(చిత్త 3,4, స్వాతి, విశాఖ 1,2,3)

మీకు యీ వారంలో తీరిక ఉండదు పనుల తొందరవల్ల భోజన సౌకర్యం సరిగా అమరదు. మీ ఆరోగ్యం జాగ్రత్తగా చూచుకోండి. కొన్ని సందర్భాలలో హోదా గల వ్యక్తులతో అభిప్రాయ భేదాలు రావచ్చు. మీ మాట చెలామణి కావాలనే పట్టుదల కల్గుతుంది భార్యా పిల్లల ప్రయాణాలకు, వస్తువాహనాలకూ డబ్బు ఖర్చు చేస్తారు. డబ్బు ఇబ్బందులుండవు, యాత్రములు, వాహనములు వల్ల చికాకు పడ్డవుతుంది కోర్టు కచ్చేరీ వవ్యవహారాలలో ధైర్యంతో పని చేస్తారు. ఎటువంటి చిక్కులైనా ఎదుర్కొన కల్గుతారు వృత్తి వ్యాపారాలలో ముందుకు సాగుతారు. ఉద్యోగంలో మాట పట్టింపులు రాకుండా జాగ్రత్త పడండి. 5 శ్రమ, అశాంతి, అనుమానాలు, 6 నుంచి 10 విందులు, సత్సాంగత్యం, వినోదాలు, సంతోషం, 11 అజీర్ణం, వివాదాలు.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో చికాకులు ఎక్కువగా ఉంటాయి. డబ్బును గురించిన ఆందోళన పెరుగుతుంది. యింటివని వస్తువాహనాలు కొంటారు. క్రితమనికి ఎక్కువ ఖర్చు అవుతుంది. ఆప్తులతో కలుసుకుంటారు. కుటుంబ వ్యవహారాలలో సుఖం సంతోషం పొందుతారు, మీ ఆరోగ్యం జాగ్రత్తగా చూచుకోండి, వృత్తి వ్యాపారాలు

ఆచార్య వినోబాతో పంజాబ్ గవర్నర్ చర్చలు

లాహోరు, ఏప్రిల్ 2

ప్రస్తుతం పంజాబ్‌లో పాదయాత్ర చేస్తూ సింఘనిలో మకాం చేస్తున్న ఆచార్య వినోబా భావేను గవర్నర్ శ్రీ ఎస్. చందర్ సింగ్ నేడు కలిశారు.

పంజాబ్‌లో ప్రస్తుత పరిస్థితిని గురించి వారు చర్చలు జరిపినట్టు విశ్వసించబడుతున్నది.

అకాలీ నాయకుడు మాస్టర్ తారా సింగ్ కూడా నేడు ఆచార్య వినోబాతో రెండవసారి సంభాషణలు జరిపారు

తరువాత శ్రీ తారాసింగ్ డిల్లీకి వెళ్ళారు. ఆయన చర్చల గురించి వివరాలేమీ తెలియటంలేదు

సహకార సంఘాలు

(8వ పేజీ తరువాయి)

సౌకర్యాలన్నీ కల్పిస్తాయా లేక, పరపతిని మినహాయిస్తాయా? ఈ విషయం ముందుగా నిర్ధారణ చేసుకోవలసి వుంది. ఒకవేళ పరపతి సౌకర్యాలు కూడా కల్పిస్తాయని అనుకుంటే, పరిమితులేని పూచీ పద్ధతిపై యే వ్యాపారం చేస్తారు? పరిమితుల పూచీ పద్ధతిపై యే వ్యాపారం చేస్తారు? పరిమితుల పూచీ పద్ధతిలో ఋణ సౌకర్యం తగ్గిపోతుంది సభ్యులు చెల్లించే వాటా ధనానికి కొన్ని రెట్లు అధికంగా మాత్రమే ఋణసౌకర్యం కల్పించే అవకాశం ఉంది. పరిమితులేని పూచీ పద్ధతిమీద వైతేనే ఎక్కువ ఋణ సౌకర్యం లభించే అవకాశముంది. కాని ఒక్క సభ్యుడు ఋణం చెల్లించకపోతే పద్ధతిలో, వెరో సభ్యులకు అస్తి ఉంటే దాన్ని స్వాధీనం చేసుకుంటారు. అందుచేత సత్ప్రవర్తనగల వారు ఈ సంఘాలలో చేరటానికి జంకుతారు. సేవా సంఘాలు గ్రామానికి మాత్రమే పరిమితమై ఉంటాయి కనుక ప్రభుత్వం ఈ విషయమై ఒక నిర్ణయానికి రావలసి ఉంటుంది.

మరొక ముఖ్య విశేషమేమిటంటే రిజర్వు బ్యాంకు నుంచి 11/2 శాతం వడ్డీతో విడుదలయ్యే ఋణాలు, రైతులకు అందేసరికి 7 1/2 శాతం వడ్డీవరకు పెరుగుతున్నది స్టేట్, జిల్లా బ్యాంకుల ద్వారా, గ్రామీణ పరపతి బ్యాంకుల ద్వారా, ఈ ఋణాలు రావటంతో వడ్డీ రేటు ఈ విధంగా పెరిగి పోతున్నది ఇలా వడ్డీ రేటు పెరగ కుండా సరళమైన రేటుకు ఋణ సౌకర్యం రైతులకు లభించేటట్లు చూడవలసి వుంది. ఈ విషయం కూడా ప్రభుత్వం శ్రద్ధగా గమనించవలసి వుంది

ఇంకొక ముఖ్య విషయమేమంటే సేవాసంఘాలను ప్రత్యేకంగా యే వ్యాపారం చెయ్యాలా లేక పైన వివరించిన ప్రాథమిక సంఘాలనే సేవాసంఘాలుగా మార్చు చేస్తారా? అయితే కొత్త సంఘాలను ప్రతి గ్రామంలో నెలకొల్పి, ప్రాథమిక సంఘాలను రద్దుచేసే పక్షంలో, ప్రాథమిక సంఘాలనే సేవా సహకార సంఘాలుగా మార్చి త్వరగా పని జరుగుతుంది. ఇలాచేస్తే ప్రాథమిక సంఘాల స్వరూపస్వభావాలను మొత్తంగా మార్చి వేయవలసి ఉంటుంది ఈ విషయాలు కూడా శ్రద్ధగా యోచించవలసి ఉంటుంది:

సేవా సహకార సంఘాలు రైతులకు ఈ క్రింది విధంగా ఉపయోగ పడగలిగినట్లయితే వాటి సంస్థాపన సార్థకమవుతుంది.

1 తక్కువ వడ్డీకి రైతులకు చాలినంత వరకుపరపతి సౌకర్యం కల్పించాలి.

2 ఎరువులను, పరికరాలను కావలసినంత మేరకు సరఫరా చెయ్యాలి.

3. వ్యవసాయ పరికరాలను, పశువులను కొనటానికి రైతులకు అప్పులివ్వాలి

4. ఉమ్మడి ఉపయోగానికి అవసరమైన పెద్ద పెద్ద వ్యవసాయ సాధనాలను సంఘాలే కొని, రైతులకు అద్దెకిస్తూ ఉండాలి.

5 పంటలకు తెగుళ్ళు దాపురించినప్పుడు వాటి నివారణకు కావలసిన రసాయనికపు మందులు, వాటిని చల్లే యంత్రాలు మొదలైనవాటిని సంఘాలే కొని సరఫరా చెయ్యాలి.

6 పశువులను నిల్వ చెయ్యటానికి గిడ్డంగులను నిర్మాణం చెయ్యాలి.

7. ధాన్యాన్ని తనఖా పెట్టుకొని రైతులకు అప్పులివ్వాలి.

8. రైతులు పండించే ధాన్యాదులను మార్కెట్ చేసి సరైన ధర రాబట్టాలి విదేశాలకు ఎగుమతి అయ్యే వాణిజ్యపు పంటలకు విదేశాలలో మార్కెటింగ్ సౌకర్యాలేర్పాటు చెయ్యాలి

ఈ కార్యక్రమాలన్నీ నిర్వహించటానికి సేవా సహకార సంఘాలకు డబ్బు సమకూర్చుట మనేది పెద్ద సమస్య. ఈ విషయంలో ప్రభుత్వం ఏ విధానాన్ని అనుసరిస్తుందో చూడవలసి ఉంది.

ఈ ప్రకారం సేవా సహకార సంఘాలను సక్రమంగా నిర్వహించి రైతులకు సమగ్రంగా తోడ్పడే విధంగా తీర్చిదిద్దగలిగినట్లయితే సహకార సేద్యానికి కావలసిన వాతావరణం తానంతట అదే ఏర్పడటానికి వీలుంది. సహకార సేద్యం యొక్క భవిష్యత్తంతా ఈ సేవా సహకార సంఘాల నిర్వహణ మీదనే ఆధారపడి వున్నది.

డెమోక్రటిక్ పార్టీతో తనకు సంబంధం లేదని వరంగల్ ప్రముఖుని ప్రకటన

వరంగల్, ఏప్రిల్ 4

డెమోక్రటిక్ పార్టీతో తనకు సంబంధాలు లేవని, రేపు ఇక్కడ ప్రారంభం కానున్న డెమాక్రటిక్ పార్టీ సమావేశాల సందర్భంగా కొందరు తన పేరును ఉపయోగించటం జరుగుతున్నదని శ్రీ పోళ్ల కృష్ణమూర్తిగారు నేడిక్కడ ఒక ప్రకటన చేశారు.

9-4-1959 న బ్రహ్మాండమైన విడుదల!

ఎ. వి. ఎమ్. వారి

బాయ్ బేబి

ప్రభాత్ హైదరాబాద్ — అలంకార్ సికిందరాబాద్

కర్ణాటక ఫిలిమ్స్ ద్వారా విడుదల

(Trupix)

నేడే చూడండి! నేడే చూడండి!!

క్వాత్రా ఫిలిమ్స్ వారి

అదాలత్

పద్మశ్రీ నర్గిస్, సుదేవ్ కుమార్, ప్రాణ్, అచలా సచ్ దేవ్, మురాద్.

ప్యాలెస్ హైదరాబాద్ — కమల్ హైదరాబాద్ — అజంతా సికిందరాబాద్

నేడు, 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30 — నేడు, 3 ఆటలు: 3-30, 6-30, 9-30

6 వ తేదీనుంచి 9 వ తేదీవరకు ప్యాలెస్‌లో మాత్రం 3 30 గంటలకు మ్యాటినీ గలదు.

(Trupix) — మ్యూజికల్ ఫిలిమ్స్ రిలీజ్ —

ఆకాశవాణి

(8 వ పేజీ తరువాయి)

5 15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము, గ్రామదేవత: నాటకము 7-30 హైదరాబాదు ఎ వరె 8-15లోక్ సంగీతం 9-30 హైదరాబాద్ ఎ వరె 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార వివిధాలు 6-35 వాద్య సంగీతం 6-40 భక్తిరంజని: సంప్రదాయ కీర్తనలు 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వరె 7-45 సంగీత శిక్షణ 8-00 ఆర్గ్‌మున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హరి నామమచ్చాస్త్రి 1-00 కార్మికుల కార్యక్రమము పాటలు, పద్యాలు (గ్రా. 8.) 1-30 లలిత సంగీతం (గా, 8.) 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము, గ్రామదేవత రూపకము) 7-30 విశ్వ విద్యాలయాలకు 7-45 మేక్ చిన్నమౌలానా హెచ్: నాదస్వరం 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 అభివృద్ధిలో సాహస సంఘటనలు 9-30తలవని తలంపు: రంగస్థల నాటక రచన, నిర్వహణ: పులుగుండ్ల రామకృష్ణయ్య, బృందము 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

కృషి వివరాలు

(8వ పేజీ తరువాయి)

సహాయంతో 10 రాష్ట్రాలలో రాత్రి పూట వందేసి మంది పడుకోడానికి వీలైన 28 శయన మందిరాలు నెలకొల్పబడ్డాయి. ఈ శయన మందిరాలలో స్నాన సౌకర్యాలు, వినోద సౌకర్యాలు ఉంటాయి. పెద్ద పట్టణాలలో రోడ్లప్రక్కన నివసించే వారికి కొన్ని కొన్ని మందిరాలతో ఆహారం కూడా పెడతారు.

సంక్షిప్త శిక్షణ తరగతి

సంక్షిప్త శిక్షణ తరగతుల ద్వారా 8వ తరగతి వరకు మహిళలకు చదువు చెప్పడానికి 14 రాష్ట్రాలలో 46 సంస్థలకు గ్రాంట్లు యిచ్చారు. తగిన వయస్సు, అర్హతలు ఉన్న మహిళలకు కొద్దికాలం పాటు శిక్షణ యిచ్చి, వారిచేత మాధ్యమిక పాఠశాలా పరీక్ష పాసు చేయించడానికి ఈ తరగతులు ఉద్దేశించబడ్డాయి. అప్పుడే మహిళలు గ్రామసేవికలూ మొదలైన ఉద్యోగాలకు శిక్షణ పొందడానికి అర్హులు అవుతారు.

గొర్రెల కాపరి అరెస్టు

అలహాబాద్ జిల్లా గ్రామంలో కాంగ్రెస్ వాదులపై దాడి సంఘటన

అలహాబాద్, ఏప్రిల్ 3

రక్తంకోసం వచ్చిన వైద్యులనుకొని అలహాబాద్ జిల్లాలోని ఒకగ్రామంలోని ప్రజలుగతమంగళవారంనాడు జీప్ మీద వచ్చినకొందరుకాంగ్రెస్ వాదులపై దాడి జరిపిన సంఘటనను పురస్కరించుకొని పోలీసులు ఆ గ్రామంలోని గొర్రెల కాపరిని అరెస్టు చేశారు.

ఎవరో కొందరు మనుష్యులు జీప్‌లో వచ్చి తనని బలవంతంగా ఆపి రక్తం తీసుకొని వెళ్ళిపోయారని రెండు రోజులక్రిందట గ్రామం అంతటా అతడు పుకారు లేవదీశాడట; గ్రామస్థులు జరిపిన దాడిలో ముగ్గురు కాంగ్రెస్ వాదులు తీవ్రంగా గాయపడ్డారట

జీప్‌లో వెళుతున్న కాంగ్రెస్ వాదులు అలహాబాద్‌లో నెహ్రూ పర్యటనకు సంబంధించి తగిన ఏర్పాట్లు గావించటానికిగాను అక్కడికి వెళుతున్నారు

పశ్చిమ టర్కీలో తీవ్రమైన భూకంపం

నష్టం జరిగి ఉండవచ్చునని వార్తలు

ఇస్తాంబుల్, ఏప్రిల్ 3

పశ్చిమ టర్కీలోని మార్మారా సముద్ర ప్రాంతంలో నేడు తీవ్రమైన భూకంపం వచ్చి, గ్రామాలలోని ప్రజలు భయపడి ఇళ్లు వదలి బైటికిపారిపోయివచ్చినట్లు ఇస్తాంబుల్ సాంకేతిక విశ్వ విద్యాలయానికి సంబంధించిన పరిశోధనాలయం ఒక వార్త వెల్లడించినది నష్టం జరిగి ఉండవచ్చునని కూడా ఆ వార్తలో సూచించబడినది.

Printed and Published by Srimati Sita Yudhvir at Vir Milap Press, Mukarramjahi Road Hyderabad, Editor: K S. Subramanyam

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 4

ఢిల్లీలో జరుగుతున్న జాతీయాభివృద్ధి మండలి సమావేశాల్లో పాల్గొని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గారు ఏప్రిల్ 6వ తేదీన రాజధానికి తిరిగి వస్తారు.

'కళా వెంకట్రావునగర్'

ఖమ్మంలో రాజకీయ మహాసభ సన్నాహాలు

ఖమ్మం, ఏప్రిల్ 3

ఈ నెల 25 26 తేదీలలో యిక్కడ జరుగనున్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ రాజకీయ మహాసభల నిమిత్తం జరుగుతున్న యేర్పాటును స్వయంగా పరిశీలించడానికి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డిగారు యిక్కడికి విచ్చేశారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీఖమ్మం వెంగళరావు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు శ్రీయుతులు హిరాలాల్ మోరియా, శీలం సిద్ధారెడ్డిగార్లు, తదితర ముఖ్య కార్యకర్తలు స్వాగతం ఇచ్చారు,

శ్రీయుతులు వెంగళరావు, మోరియా, సిద్ధారెడ్డిగార్లు, వెంటరాగా శ్రీ రంగారెడ్డిగారు సభల నిర్వహణ నిమిత్తం ఉద్దేశించబడిన స్థలాన్ని, అక్కడ పెద్ద యెత్తున జరుగుతున్న యేర్పాట్లనూ పరిశీలించారు ప్రతినిధులు, ముఖ్యాతిథులు, కార్యకర్తలు, సేవాదళ సభ్యులు, నిమిత్తం ఏర్పాటు చేయబడిన సౌకర్యాలను స్వయంగా చూశారు. ప్రతినిధుల సమావేశం నిమిత్తం స్థానిక ఆంధ్ర శాలికోన్నత పాఠశాలకి సంబంధించిన విశాలమైన ఆవరణలో చల్లని పందిళ్ళు వేదికతో సహా నిర్మించబడుతున్నాయి. సుమారు 2వేలమంది ప్రతినిధులు హాయిగా కూర్చుని చర్చలు సాగించడానికి వీలుగా యీ నిర్మాణం జరుగుతోంది. బహిరంగ సభల నిమిత్తం స్థానిక అటల మైదానంలో భారీ యెత్తున యేర్పాట్లు సాగుతున్నాయి. సుమారు లక్షమంది ప్రేక్షకులు కూర్చోవడానికి తగిన సౌకర్యాలు అమర్చబడుతున్నాయి. ఈ స్థలంలో దాదాపు మూడున్నర వేల రూపాయల వ్యయంతో వేదిక నిర్మించడానికి నిశ్చయం జరిగినది.

నిపుణుల సలహాలతో అఖిలభారత కాంగ్రెస్ మహాసభ పెండాల్ సద్ధతిలో సాగుతున్న యీ బృహత్తర నిర్మాణాల వివరాలు తెలుసుకొని శ్రీ రంగారెడ్డి చాలా సంతృప్తిని వెలిబుచ్చి ఆహ్వాన సంఘంవారి కృషిని చాలా ప్రశంసించారు.

సభా స్థలానికి స్వర్గీయ "కళా వెంకట్రావునగర్" అని నామకరణం జరిపి, వివిధ నాయకుల పేర్లతో నాలుగు వైపులా నాల్గు పెద్ద గేట్లు నిర్మించడానికి నిశ్చయింప బడింది

ఇతర వివరాలను శ్రీ రంగారెడ్డి గారు అడిగి తెలుసుకొని రాత్రికి విజయవాడ వెళ్ళిపోయారు శ్రీ రంగారెడ్డి గారి వెంట రాజ్యసభ సభ్యులు శ్రీ నరోత్తమ రెడ్డిగారు కూడా వచ్చారు.

గుండ్ల కుంటలో పశు ప్రదర్శనం

గుండ్లకుంట, ఏప్రిల్ 3

జమ్మలమడుగు తాలూకా గుండ్లకుంట గ్రామములో మార్చి 30వ తేదీన "పశు సంవర్ధక శాఖ" వారి ఆధ్వర్యమున పశుప్రదర్శనము యేర్పాటు చేయబడెను. ఈ సందర్భములోనే గత మాసములో కడప జిల్లా భారత్ సేవక్ సమాజ్ కన్వీనరు శ్రీ వై. ఆది నారాయణరెడ్డి గారిచే శంకుస్థాపన చేయబడిన పశుశాఖ కీలక కేంద్రానికి జమ్మలమడుగు బ్లాకు డెవలప్ మెంట్ కమిటీ అధ్యక్షుడు శ్రీయం. దివ్యారెడ్డిగారు ప్రారంభోత్సవం జరిపారు.

పశు ప్రదర్శనానికి శ్రీమతి ఆర్. రత్న రాజు ప్రారంభోత్సవం జరిపారు. జమ్మలమడుగు బ్లాక్ డెవలప్ మెంట్ ఆఫీసరు శ్రీ బి శ్రీనివాసాచారి గారు ఆ సందర్భంలో ప్రసంగించారు శ్రీ యం. దివ్యారెడ్డి గారు అధ్యక్షత వహించిరి.

ఈ కార్యక్రమము గుండ్లకుంట పశు సంవర్ధక శాఖా కీలక కేంద్ర వైద్యుడు శ్రీ పి. శేషగిరిరావు, జమ్మలమడుగు బ్లాకు డెవలప్ మెంటు పశువుల డాక్టరు శ్రీ కె సత్యనారాయణ రెడ్డి గారల పర్యవేక్షణ క్రింద ప్రదర్శనం జయప్రదముగా నిర్వర్తింపబడెను. గ్రామ ప్రముఖులు శ్రీ యువాబు జి. వి. చలపతిరెడ్డి, చిదంబర రెడ్డి, పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ పి. చన్నారెడ్డి గ్రామసేవకులు శ్రీ వి. రామారెడ్డి గారలు కార్యక్రమం జయప్రదముగా జరగటానికి ఎంతో సహకరించారు.

సమావేశ ప్రారంభములో శ్రీ కళా వెంకటరావు గారి మృతికి విచారము తెలియ జేస్తూ వారి ఆత్మశాంతికి రెండు నిమిషములు మౌనము పాటించబడెను. పోటీలలో నెగ్గిన వారికి శ్రీమతి ఆర్. రత్న రాజు గారు బహుమతులను పంచిరి.

దలైలామా ప్రయాణం

(1 వ పేజీ తరువాయి)

లూపే వికసిత అడవిజాతి పుష్పాలు విరునవ్వుతో ఆయనకు స్వాగతమిస్తాయి. 15 రోజులపాటు మార్గయాసాన్ని అనుభవించిన దలైలామాకు టవాంగ్‌లో సంతుష్టమైన విశ్రాంతి లభిస్తుంది. ఆహ్లాదకరమైన వాతావరణ పరివేష్టితుడై ఆయన కొంత కాలం అక్కడే గడుపుతారు.

టవాంగ్ వెళ్ళే మార్గం డరాంగ్ జిల్లాలోని రంగాపుర మీదుగా వెడుతుంది. తొమిటల్లనుంచి రంగాపుర వరకు జీపులో వెళ్ళటానికి వీలైన మార్గం వుంది.

రాజధాని ఢిల్లీలో సంభ్రమం

దలైలామా క్రిందటనెల 31వ తేదీనే భారతదేశం ప్రవేశించినట్టు పెకింగ్ నుంచి ముందుగా వార్త వెలువడటం ఇక్కడ అధికారులకు ఆశ్చర్యం కలిగించినది.

నవనైనా వార్తా సంస్థకు ఈ వార్త ఎలా అందినదనే విషయంపై ఇక్కడ బాగా ఊహాగానాలు సాగుతున్నాయి

దలైలామా వచ్చే విషయం భారత అధికారులకు ఎంతమాత్రం తెలియదని ఇక్కడ అధికారికంగా చెప్పబడినది. అయితే కొన్ని వార్తలను పురస్కరించుకొని ఆయన భారత దేశం ప్రవేశించే అవకాశం కలదని సరిహద్దు అధికారులు ఊహించినట్టు తెలుస్తున్నది. ఈ ఊహ ఆధారంగానే సరిహద్దు కాపలా కేంద్రాలలో జాగ్రత్త చర్యలు తీసుకోబడినవి.

మార్చి 29 వ తేదీన మధ్యాహ్నం దలైలామా వద్ద నుంచి వచ్చిన ఒక వార్తాహరుడు చుటాంగ్మా సరిహద్దు కాపలా కేంద్రం అధికారులను కలుసుకున్నారు దలైలామాను గూర్చి వార్తాహరుడు అందజేసిన సమాచారాన్ని చుటాంగ్మా అధికారులు వెంటనే భారత ప్రభుత్వానికి చేర్చలేదు. రెండు రోజులు కంచర గాడిదపై ప్రయాణం చేసి ఒక అధికారి డివిజన్ హెడ్ క్వార్టర్స్‌లోని పై అధికారులకు దలైలామా సమాచారాన్ని చేరవేశాడు. (చుట్మాంగ్ నుంచి రేడియో ద్వారా డివిజన్ హెడ్ క్వార్టర్స్‌కు ఈ సమాచారాన్ని పంపే అవకాశం లేక పోయినది) అక్కడి నుంచి వైర్ లెస్ ద్వారా మరొక స్టేషన్‌కు ఈ సమాచారం అందినది. చివరకు 31వ తేదీ రాత్రి 8 గంటలకు షిల్లాంగ్‌లో ఈసమాచారం అధికారులకు అందినది

దలైలామా భారతదేశంలో ప్రవేశించినవిషయం ఏప్రిల్ 1 వ తేదీ భారత ప్రభుత్వానికి తెలిసినది.

మార్చి 31 వ తేదీ సాయంత్రానికి దలైలామా సరిహద్దులనుదాటి భారత దేశంలో కాలుపెట్టారు సరిహద్దు అధికారులు ఆయనకు తగు గౌరవమర్యాదలతో స్వాగతమిచ్చారు. దలైలామా వెంట ఆయనతల్లి, తమ్ముడు మరి ఐదుగురుఉన్నారు. ఇంకొకబట్టుగా ఆయన అనుచరులు 72 మంది కొంచెం ఆలస్యంగా భారతదేశం ప్రవేశించారు.

లాసానుంచి దలైలామా ఇంత దూరం ఎలా సురక్షితంగా ప్రయాణం సాగించినదీ ఇంకావివరంగా తెలియలేదు హిమాలయ పర్వతాలు, ముంచుమీద పెరిగేగలుదాటి ఆయన సాహసోపేతంగా ప్రయాణం సాగించి ఉంటారు

మార్చి 17 వ తేదీన ఆయన లాసాలోని తన భవనంనుంచి బైల్దేరినట్టు తెలుస్తున్నది. సరిగ్గా 15 రోజులపాటు విసుగు విరామంలేకుండా ప్రమాద భరితమైన మార్గంలో ఆయన ప్రయాణం చేశారు.

దలైలామా వయస్సు 23 సంవత్సరాలే అయినప్పటికీ, ఆయన ఈడుకు మించిన మేధావంతుడని ఆయనతో కొన్నాళ్లు సన్నిహితంగా గడిపినవారు చెప్పారు.

భారత, చైనాదేశాల స్నేహ సంబంధాలు భంగంకలిగించే పచర్యను ఆయన తలపెట్టరని తెలుస్తున్నది. పత్రికా విలేఖరులుదలైలామాను కలుసుకొనటానికి అధికారులు సముఖంగా కనిపించలేదు

ఆంధ్రప్రదేశ్ హిందీ మహా సభలు

విజయవాడ, ఏప్రిల్ 3

మే నెల 15, 16, 17 తేదీలలో విజయవాడలో ఆంధ్రప్రదేశ్ హిందీ మహాసభ, 20 వ హిందీ ప్రచారక సమ్మేళనము, హిందీ, తెలుగు కవి సమ్మేళనము, సాహిత్య సాంస్కృతిక సభలు జరుపుటకు తీర్మానించడ మైనది శ్రీ కాకరపర్తి భావన్నారాయణగారి అధ్యక్షతన జరిగిన భాషాభిమానుల సమావేశములో పై సభలకు ఆహ్వాన సంఘము ఏర్పాటు చేయడమైనది.

శ్రీ జి. సుబ్బరాజుగారు ఆహ్వాన సంఘాధ్యక్షులుగను, శ్రీ కాకరపర్తి భావన్నారాయణ శ్రేష్టి, శ్రీ ఎన్నెటి లక్ష్మీనారాయణ చౌదరి, శ్రీ కొంటిమళ్ళ నాగభూషణరావుగార్లు ఉపాధ్యక్షులుగను, శ్రీ కూనల పూర్ణచంద్రరావుగారు కోశాధ్యక్షులుగను, శ్రీ ఉన్నవ రాజగోపాల కృష్ణయ్యగారు ప్రధాన కార్యదర్శిగను, శ్రీ రాయపాటి రాములు, శ్రీ సుంకర కనకారావు, శ్రీ ఉప్పులూరి శ్రీరామకృష్ణయ్య గార్లు సంయుక్త కార్యదర్శులుగా ఎన్నుకొనబడిరి.

నగరంలో నేడు

సాయంత్రం ఆరు గంటలకు ఆంధ్రయువతీమండలి హాలులో శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు రచించిన "తురుష్క ప్రజాస్వామ్యం", "నా జీవిత కథ-నవ్యాంధ్రం" గ్రంథాలను కేరళ గవర్నర్ డాక్టర్ బూర్గుల రామకృష్ణరావుగారు ఆవిష్కరిస్తారు.

○ ○ ○ ○

ముషీరాబాద్ "ఏ" వార్డు దళిత జాతీయ సంఘం ఆధ్వర్యాన కేంద్ర రైల్వేమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ జన్మదినోత్సవం జరుగుతుంది. మంత్రి శ్రీ ఎమ్. నరసింగరావుగారు సభను ప్రారంభిస్తారు.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

వచ్చే సంవత్సరం అఖిల భారత పత్రికా సంపాదకుల సంఘం అధ్యక్షుడుగా "హిందూస్తాన్ టైమ్స్" పత్రిక ముఖ్య సంపాదకుడు శ్రీ దుర్గాదాస్ ఎన్నికైనారు.

భివానీ, ఏప్రిల్ 4

ఆచార్య వినోబాభావే నిన్నటి దినం ఇక్కడ పాదయాత్రను ప్రారంభించారు. భూదాన, సర్వోదయ, శాంతిసేవ కార్యక్రమాలు నిన్న ప్రారంభమైనాయి.

శుభవార్త!

వేసవి రోజులలో అదర్శమైన జలవర్ధక పానీయం "సీరా"

సీరా షాపు

బాంబే రెస్టారెంట్ ప్రక్కన, ఆబిడ్ రోడ్

సమయం ఉ॥ 6 నుంచి ఉ॥ 10 గంటల వరకు

సీరా ఇండ్లకు కూడా సరఫరా చేయబడును. అడ్వాన్సుగా రు. 10 ఆబిడ్ రోడ్ లోని మా షాపులో చెల్లించి ఆర్డరును బుక్ చేసుకొనండి. ఇండ్ల వద్ద ఇచ్చే పద్ధతివైతే సీరా ఖరీదు 0-12-0.

షాపు 81-5-59 వరకే ఉంటుంది.

నేడే చూడండి! నేడే చూడండి!!

శ్రావ్యమైన సంగీతంతోను, మనోరంజకమైన నృత్యాలతోను వినోదాన్ని చేకూర్చి బ్రహ్మానంద భరితులను చేసే సాంఘిక చిత్రం

రిపబ్లిక్ ప్రొడక్షన్స్ వారి

పెళ్లి సందడి

నాగేశ్వరరావు, అంజలి, సరోజ, చలం, గుమ్మడి, రమణారెడ్డి, ఎస్. బాలసరస్వతి

సాగర్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాదు

రెండు థియేటర్లలో మొదటి వారమంతా 2-30 గంటలకు మ్యాటినీ గలదు

మార్కండేయ వరంగల్ — అశోక్ నిజామాబాదు

(TRUPIX) — చక్రియా రిలీజ్ —

తన మధురగానంతో ప్రజల్ని పాలకుల్ని, పరవశుల్ని చేసిన సంగీత సామ్రాట్ జీవిత గాథ

ఉగాది విడుదల

శారదా ఫిలింస్ వారి

జయభేరి

దర్శకత్వం... పి. పుల్లయ్య, బి.ఎ.

రచన... ఆచార్య ఆత్రేయ, సంగీతం... పెండ్యాల

నిర్మాత... మాసిరెడ్డి నారాయణరావు

సవయుగ రిలీజ్

9-4-59 వ తేదీన 2-30 గంటలకు మ్యాటినీతో విడుదల!

కమల్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికిందరాబాద్ — రామా వరంగల్ — రవీ నిజామాబాద్

(TRUPIX)